17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 02 సెప్టెంబరు 2024 | పేజీలు 11

### పిహెచ్‌సిలో డాక్టర్లు, మందులు
# అందుబాటులో ఉండాలి

**జిల్లా డాక్టర్ వినోద్ కుమార్**

**- పెద్దవడుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

అనంతపురం మేజర్ న్యూస్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు, మందులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని జిల్లా డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. ఆదివారం పెద్దవడుగూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు, సిబ్బంది డ్యూటీల వివరాలు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మాసిస్టులు ఎంతమంది ఉన్నారు, ఎలాంటి వ్యాధులు కలిగిన



రోగులు వస్తారు, మందులు అందుబాటులో ఉన్నాయా, వ్యాక్సినేషన్లు చేస్తారా, ఎంతమంది గర్భిణీలు రిజిస్టర్ చేసుకున్నారు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.

మిగతా 3లో

02

## జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు..

**నేడు అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు సెలవు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రస్తుతం ఉన్న భారీ వర్షాలు / వరద పరిస్థితి




### మాయా సొసైటీలో
# గందరగోళంగా డిపాజిటర్లు..

- పాలకవర్గం ముసుగులో పేట్రేగుతున్న అక్రమార్కులు.. బాహాటంగానే దుయ్యబడుతున్న సొసైటీ సభ్యులు
- విద్యుత్ ఉద్యోగులు..
- అవినీతిమయంగా మారినా కన్నెత్తి చూడని ఇన్‌కం టాక్స్, ఎసిబి అధికారులు..
- జిల్లా కలెక్టర్ విచారణ కమిటీ వేస్తే అనేక అక్రమాలు వెలుగులోకి..

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం విద్యుత్ శాఖ కొందరి చెరలో బందీ అయింది. విద్యుత్ శాఖ ఉద్యోగులకు ఉన్న వెసులుబాటును

మిగతా 4లో

# ముసురు.. ముసుగు

**ఉద్యోగులకు 5వ తేదీ వరకు సెలవులు రద్దు**

తాడిపత్రి మేజర్ న్యూస్ : అల్పపీడన ప్రభావంతో తాడిపత్రి



ప్రాంతంలో రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. శనివారం ఉదయం

02












## ముసురు.. ముసుగు

▸▸ మొదటి పేజీ తరువాయి

నుంచి విడవకుండా వర్షం పడుతున్నందుకులో తట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు పెరుగుతోంది. ఎడ తెరిపి ఇవ్వని వానకు జనజీవనం స్తంభించింది. కాలువల్లో పూడిక పేరుకు పోవడంతో ఆటంకం ఏర్పడి.. వర్షపు నీరు రోడ్డు మీదకు చేరుతోంది. దీంతో ముంపు తీవ్రత పెరుగుతోంది.

**అప్రమత్తమైన యంత్రాంగం:**

భారీ వర్షాల కారణంగా తాడిపత్రి మున్సిపల్ రెవెన్యూ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో మున్సిపల్ కమిషనర్ శివరామ కృష్ణ అధికారులతో సమీక్షించారు. ఈ నెల 5వ తేదీ వరకు అధికారులకు సెలవులు రద్దు చేశారు. యంత్రాంగం అన్ని వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**కంట్రోల్ రూం ఏర్పాటు:**

వర్షబాధితుల కోసం మున్సిపాలిటీలో 24 గంటలు కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. వర్ష ప్రభావిత ప్రాంతాల ప్రజలు సమస్యలను మున్సిపల్ కంట్రోల్ రూం – 08558222229 సంప్రదించవచ్చు. అలాగే రెవెన్యూ యంత్రాంగం కూడా అప్రమత్తం అయింది. ఇక్కడ అన్ని సమయాల్లో సిబ్బంది అందుబాటులో ఉండేలా విధులు కేటాయించారు.

## వర్షం, వరదల కారణంగా నేడు పాఠశాలలకు సెలవు : విద్యాధికారి లక్ష్మన్న

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు నేడు సోమవారం సెలవు ప్రకటించినట్లు మండల విద్యాధికారి లక్ష్మణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం, వరద పరిస్థితుల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సెలవు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాలలకు సెలవు ఉందని విద్యార్థులు బయట తిరగకుండా ఇంటి వద్దనే ఉండేటట్లు తల్లిదండ్రులు చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రైతు సంఘం జెండా ఆవిష్కరణ

**- పాల్గొన్న రైతు సంఘ నాయకులు, రైతులు**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** బడాబాబుల నుండి వ్యవసాయాన్ని కాపాడుకుందాం. అనే నినాదంతో సెప్టెంబర్ 1 రైతు కోరికల దినోత్సవం సందర్భంగా రైతు సంఘ



నాయకులు,మండల రైతులతొ కలిసి పుట్లూరు మండలంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జెండా ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు పుట్లూరు మండలం ఎంపీడీవో కార్యాలయం నందు రైతులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగాఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి.టి.రామాంజీ, రైతు సంఘం మండల కార్యదర్శి సత్తార్ గోపాల్ లు మాట్లాడుతూ రైతేరాజు రైతే దేశానికి వెన్నుముక రైతులేనిదే రాజ్యం లేదంటూ ఒకనాడు రైతన్నలను పాలకులు కీర్తించారు. కానీ నేడు రైతు అనే పదాన్ని పాలకవర్గాలు మటుమాయం చేసే దిశగా శ్రీకారం చుడుతున్నాయి అన్నారు. అలాగే రైతు వ్యవసాయరం లో అభివృద్ధి కోసం సాధించాల్సిన 16 అంశాలతో కూడిన డిమాండ్లను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం గౌరవ అధ్యక్షులు టి. బాలగురయ్య, మండల ఉపాధ్యక్షుడు, చిన్ని కృష్ణుడు , మండల అధ్యక్షుడు ఏ నాగయ్య, మండల సహాయ కార్యదర్శి టి.ఓబులయ్య ,టి.నాగమునేంద్ర, చిన్నకుల్లాయప్ప, ఓబుల్ రెడ్డి, పూజారి కులయప్ప, నాగేంద్ర, బాలకొండయ్య, అంకిరెడ్డి, నాగ పుల్లయ్య అంజనప్ప రైతులు నారాయణస్వామి, మహిళా రైతులు రామాంజనమ్మ, లక్ష్మీదేవి కుల్లాయమ్మ అంకాలమ్మ పాల్గొన్నారు.

## సత్యమ్మ ఆలయంలో తెలుగు తమ్ముళ్ల పూజలు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 1 ముఖ్యమంత్రిగా ప్రమా ణ స్వీకారం చేసి నేటికీ 30 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రప టానికి తెలుగు తమ్ముళ్లు పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సుఖ సంతోషాలతో ఆయుర్ ఆరోగ్యా లతో ఉండాలని ,సత్యమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, డైరెక్టర్ ఎన్ నరసింహులు, బయపరెడ్డి, ఎం.రవి కుమార్, కేబి మంజు నాథ్ రెడ్డి, డి. హనుమంత రెడ్డి, ఎస్ డి గంగరాజు, ఎం నరసింహులు, వడిత్య మహేంద్ర నాయక్ , పల్లపు సాయికుమార్, డ్రైవర్ అంజిబాబు, అబ్బాస్ ఖాన్, సి నరేందర్ రెడ్డి, బొజ్జే నాయక్, ఎల్లప్ప, మా జీ డీలర్ రామప్ప, అనిల్ కుమార్, బేల్దారి రాజు, ఆటో బాషా, బాసం వెంకట్రా మిరెడ్డి, ఎస్ కేశవరెడ్డి, బి బాలకృష్ణారెడ్డి నాయకులు పాల్గొన్నారు.

### ప్రభుత్వాలు మారినప్పుడల్లా

## మారడానికి పెన్షన్ భిక్ష కాదు..

### ఉద్యోగుల హక్కు... ఏపిటిఎఫ్ 1938

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 రాష్ట్ర సంఘం పిలుపుమేరకు అనంతపురం జిల్లా శాఖ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి ,శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో సెప్టెంబర్1వ తేదీని దుర్మార్గమైన సిపిఎస్ అమలు విద్రోహ దినంగా పాటించింది. స్థానిక టవర్ క్లాక్ సెంటర్ గాంధీ విగ్రహం ముందర నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ విద్రోహానికి 20 ఏళ్లు పూర్తయిందని ప్రభుత్వాలు మారినప్పుడల్లా మారడానికి పెన్షన్ బిక్ష కాదు.. ఉద్యోగుల హక్కు అని వారు నినదించారు. ఈ సందర్భంగా వారు పలు డిమాండ్లు చేశారు. పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ తప్ప మరో ప్రత్యామ్నాయం ఒప్పుకోమన్నారు. ఓ పి ఎస్ అమలు అయ్యేదాకా సెప్టెంబర్ 1 వ తేదీని ఉద్యోగ ఉపాధ్యాయుల జీవితాల్లో చీకటి రోజుగా విద్రోహ దినంగానే పాటిస్తామనీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యం. వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీక్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి , శ్రీనివాస నాయక్, గౌరవాధ్యక్షులు పివి



ప్రసాద్, జిల్లా పూర్వ అధ్యక్షులు రవీంద్ర, రామా నాయక్, జిల్లా అదనపు కార్యదర్శి ఆంజనేయులు నాయక్, జిల్లా అకాడమిక్ కమిటీ కన్వీనర్ అశోక్ నాయక్, జిల్లా నాయకులు వజీర్ భాష, రమేష్ రెడ్డి, రామకృష్ణ, నరసిం హులు, ఫక్రుద్దీన్, నాగార్జున, ఆదినారాయణ, నాగరాజు, హుస్సేన్, రామాంజనేయులు, పార్థసారథి, షమీవుల్లా, హుస్సేన్ ఖాన్,తిరుపాల్ నాయక్, వివిధ మండలాల ఫెడరేషన్ భాద్యులు ఆదినారాయణ, కిరణ్ షమీ, తిరుపాల్ నాయక్ ఎర్రి స్వామి,కుల్లాయప్ప నాయక్, తిక్కయ్య, అనిల్, రాజా, రామాం జనేయులు, ఆంజనేయులు,కనేకల్,బెలుగుప్ప మండల ఫెడరేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### 4న నిత్యావసరాల ధరలు తగ్గించాలని

## సిపిఐ ఆధ్వర్యంలో నిరసన.. కరపత్రాలు విడుదల

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సిపిఐ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన నిత్యావసర వస్తువులు ధరలు తగ్గించాలి, ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్ట పరచాలి, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి, పెట్రోల్ డీజిల్ రేట్లు తగ్గించాలని గుంతకల్లు పట్టణం నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి గోవింద్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్ర స్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం సిపిఐ జాతీయ పార్టీ మరియు సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా గుంతకల్లు సిపిఐ పార్టీ కార్యాలయం నందు కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం కామ్రేడ్ బి గోవింద్, కామ్రేడ్ ఎం వీరభద్రస్వామి మాట్లాడుతూ రోజురోజుకు నిత్యవసర వస్తువులు ధరలు చుక్కలు అంటుతున్నాయని బియ్యము పప్పులు, కంది బెల్లు ఎల్లిపాయలు చింతపండు వంటి నిత్యవసర వస్తువులతో పాటు కూరగాయల ధరలు కూడా ఆకాశాన్ని అందుతున్నాయని పేద సామాన్య మధ్యతరగతి ప్రజలు ఏమి కొనేతట్లు లేదు ఏమి తినేతట్టు లేదు దీనికి తోడు పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విపరీతంగా పెంచింది పేదల ఆదాయం పెరగకుండా ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజా జీవన అస్తవ్యస్తంగా మారుతుంది. అధిక ధరలు తగ్గింపు హామీలు కేవలం ఎన్నికల ప్రచారానికే పరిమితమయ్యాయి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను ఇవ్వాల్సిన ప్రభుత్వం కేవలం నాసిరకం



బియ్యం పంపిణీతో సరిపెట్టుకోవస్తున్నారు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ కేవలం కార్పొరేట్ గుప్త పెట్టుబడిదారుల అడుగులకు మడుగులోతుతో పాలన సాగిస్తుంది తప్ప ప్రజా జీవన ప్రమాణాలు మెరుగుదలకు ఏమాత్రం ప్రయత్నించడం లేదు. అధిక ధరలను అరికట్టి పెరుగుదలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా 2024 సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి ఆరవ తేదీ వరకు మన రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలలో సిపిఐ ప్రజా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తారని కావున ప్రజానికం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి మహేశ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ప్రజానాట్య మండల జిల్లా కార్యదర్శి పి సీ కుల్లాయప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాదు, పుల్లయ్య, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వినోదు, రోహిత్, సిపిఐ రాజేంద్రనగర్ శాఖ కార్యదర్శి నందు తదితరులు పాల్గొనడం జరిగింది.

### పంట పొలాల్లో వరద నీరు నిల్వ లేకుండా...

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

### ఉరవకొండ తహశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు తమ పంట పొలాల్లో వరద నీరు నిల్వ లేకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించి తమ పంటలను కాపాడుకోవాలని ఉరవకొండ తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ యస్. మహబూబ్ బాషా ఆదివారం మండల వ్యవసాయ అధికారి శుభకర్‌తో కలిసి మండలంలోని చిన్న ముష్టూర్, కోనాపురం గ్రామాల్లోని వేరుశనగ, కంది పొలాలను సందర్శించారు. అధిక వర్షాలతో ఎక్కడైనా పంట పొలాలు దెబ్బ తిన్న విషయాన్ని తెలుసుకునేందుకు తహశీల్దార్ క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట పొలాల్లో వరద నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, లేదంటే వంట పూర్తిస్థాయిలో నష్టపోతారని సూచించారు. రానున్న రెండు రోజుల్లో అధిక వర్షాలు పడే అవకాశం ఉందని, ముందు జాగ్రత్త చర్యలు భాగంగా వరద నీరు వెళ్లే మార్గాలను ముందే గుర్తించి అవసరమైన జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. వేరుశనగ పొలాన్ని పరిశీలించి 45 నుంచి 50 రోజుల వేరుశనగ వేరుకు 200 కేజీల జిప్సం చల్లుకుంటే కాయ నాణ్యతతో పాటు బరువు కలిగి ఉంటుందని, దీంతో ఘననీయమైన దిగుబడికి అవకాశం



ఉంటుందన్నారు. వర్షం ఆగిన వెంటనే కంది తదితర పంటలపై యూరియాలో పిచికారి చేసుకుంటే పైరు ఆరోగ్యంగా ఉంటుందని రైతులకు అవగాహన కల్పించారు. తహశీల్దార్ ఎస్. మహబూబ్ బాషా మాట్లాడుతూ ఈ – పంట నమోదుకు సెప్టెంబర్ 10 వ తేదీ వరకు అవకాశం ఉందని, ప్రతి రైతు స్థానిక రైతు సేవా కేంద్రంలో తమ వివరాలు సమర్పించి తాము సాగు చేసిన పంటలను ఈ – పంటలో నమోదు చేయించుకోవాలని తెలిపారు. సమయం తక్కువగా ఉన్నందున వీఆర్వోలు రైతు సేవా కేంద్రం సిబ్బంది తో కలిసి నిర్ణీత సమయానికి వంద శాతం ఈ –పంట నమోదు పూర్తిచేసి జిల్లాలో ఉరవకొండ డివిజన్ను మొదటి స్థానంలో ఉంచాలని తాసిల్దార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో షేక్షాన్నిపల్లి గ్రామ వ్యవసాయ సహాయకులు చిక్కన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు..

▸▸ మొదటి పేజీ తరువాయి

దృష్ట్యా, జిల్లాలోని అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు సెప్టెంబర్ 2వ తేదీన సోమవారం సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఈ విషయాన్ని తక్షణమే అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు గమనించాలని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సెలవు ప్రకటించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ



అధికారి వరలక్ష్మి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

## సిపిఎస్‌ను రద్దు చేసి
# ఓపిఎస్‌ను అమలు చేయాలి
### జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఏపీ టిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ చీకటి దినంగా అభివర్ణిస్తూ అనంతపురం స్థానిక తహసీల్దార్ కార్యాలయం -పాత తాలూకా కేంద్రంలో అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. తహసీల్దార్ కార్యాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సిరాజుద్దీన్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ పెట్టుబడులకు తలొగ్గి ఉద్యోగ ,ఉపాధ్యాయ, కార్మికుల పట్ల సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ అని కేవలం పేరు మారుస్తూ.... లేని ఆశలను నెలకొల్పి ఉపాధ్యాయులను మభ్యపెట్టడం సమంజసం కాదన్నారు. వెంటనే ప్రభుత్వం లక్షలాది మంది ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల ఏకైక నినాదమైన ఓపిఎస్‌ను మాత్రమే పునరుద్ధరించాలని



డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శులు నరేష్, సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి , జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కోటిగారి వన్నప్ప జిల్లా నాయకులు రంగనాయకులు చిదంబరెడ్డి పట్నం శ్రీనివాసులు సూర్యనారాయణ పుల్లయ్య హిమగిరి ప్రసాద్ చిదంబరయ్య వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరంట్ల శ్రీనివాసులు ఓబులేసు శ్రీనివాసులు తిప్పేస్వామి కలిముల్లా ఈశ్వరయ్య నూర్ మొహమ్మద్ సీతారాం రామాంజనేయులు శ్రీనివాసమూర్తి రామ్మూర్తి మహేష్ నస్రుల్లా భాష రవితేజ రెడ్డి సాయప్ప బాలముద్దన్న రంగా నాయుడు లక్ష్మణ్ శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో డాక్టర్లు, మందులు
# అందుబాటులో ఉండాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రిలో హాజరు కాని సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డాక్టర్లు, సిబ్బందికి డ్యూటీలు వేయాలని, వర్షాల వేళ ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలన్నారు. రోగులకు న్యాయమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆస్పత్రిలో బెడ్లను ఉపయోగించాలని, స్టోర్ రూమ్ ని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. పీహెచ్సీ నూతన భవనం పూర్తి కాగా, భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నూతన భవనంలో ఏవైనా పెండెన్సీ పనులు ఉంటే పూర్తి చేయాలన్నారు. భవనం పూర్తయితే డిఎంహెచ్ఓకి అప్పగించాలని ఏపీఎంఎస్ఐడీసీ అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.

### ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ నగర్‌లోని
### గర్భిణీకి జాగ్రత్తలు తెలియజేసిన జిల్లా కలెక్టర్

అనంతరం జిల్లా కలెక్టర్ పెద్దవడుగూరు మండల కేంద్రంలోని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ నగర్ లోని గర్భిణీ ఎం.బిందు w/o ఓబులేసు ఇంటి వద్దకు వెళ్లి ఆమెకు వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నిసార్లు ఆసుపత్రికి వెళ్లారు, టీకాలు వేసుకున్నారా, బీపీ, షుగర్ ఏమైనా ఉందా, పాలు తాగుతున్నారా, ప్రసవం ఎక్కడ చేయించుకుంటారు, జ్వరం ఏమైనా వచ్చిందా? ఐరన్ టాబ్లెట్స్ ఇస్తున్నారా, తినడానికి ఏమి ఇస్తున్నారు, చికెన్, ఎగ్, ఆకుకూరలు తింటున్నారా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ గర్భిణీని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో గర్భిణీ స్త్రీలను మెడికల్ అధికారులు తనిఖీ చేయాలని, వారికి అవసరమైన మందులు అందించాలన్నారు. అన్నిచోట్ల పారిశుధ్యం చర్యలు చేపట్టాలని, జ్వరం వస్తే ఇబ్బంది పడకుండా అన్ని మందులు అందించాలన్నారు. భారీ వర్షాల వేల గర్భిణీలు అందరూ అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. డాక్టర్లు తెలియజేసిన సూచనలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మరియు డివిఈవో వెంకటరమణ నాయక్, మెడికల్ అధికారులు శ్రీనివాస్ బాబు, అమర్నాథ్, డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వరమ్మ, ఎంపీడీవో కుళాయి స్వామి, పీహెచ్సీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లను తొలగించండి

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుద్దేకుంట గంగవరం ప్రధాన రహదారిలో రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరగడంతో రోడ్డు కనిపించకోకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు వాహనదారులు వాపోతున్నారు. ఈ రహదారి వెంట ఉరవకొండ, కళ్యాణదుర్గం బస్సులు ఇతర వాహనాలు అధికంగా వస్తూ పోతూ ఉంటాయని ఈ రహదారిలో ఎదురుగా వస్తున్న బస్సులు ఇతర వాహనాలు ముళ్లకంపలు అధికంగా ఉండడంతో రోడ్డు కనిపించక ప్రమాదాలు జరుగుతాయని కావున ఆర్అండ్‌బి అధికారులు రోడ్డుకు ఇరువైపుల ఉన్న ముళ్ళకంపలను తొలగించి ప్రమాదాలు జరగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు అధికారులకు విన్నవించుకుంటున్నారు.






## ఆర్ఎస్‌వైఎఫ్ నూతన కమిటీ ఏర్పాటు

కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండలంలోని బీసీ హాస్టల్ నూతన కార్యవర్గ సభ్యుల సమితి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శాంతరాజ్ మాట్లాడుతూ జిల్లా నాయకుల ఆదేశాలు మేరకు బీసీ హాస్టల్ నూతన కమిటీ ఏర్పాటు చేశామని తెలియజేశారు. అధ్యక్షుడు ప్రకాష్, ఉపాధ్యక్షుడు తరుణ్, కార్యదర్శి అఖిల్, సహాయ కార్యదర్శి మల్లికార్జున, హాస్టల్ కార్యవర్గ సభ్యులుగా అనిల్, ఓబులేసు, శశి, ధనుంజయ, మనోజ్, ప్రదీప్, శివప్రసాద్, జస్వంత్, మధు, కమిటీ సభ్యులు ఏ కగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం తోటి విద్యార్థులతో విద్య బోధన మరియు భోజన వసతి పరిశుభ్రత గురించి మరుగుదొడ్డు శుభ్రత గురించి తోటి విద్యార్థులతో చర్చించారు. తోటి విద్యార్థులు యోగక్షేమాలు గురించి తెలుసుకున్నారు. బీసీ హాస్టల్ లో అల్పాహారం స్వీకరించి తోటి విద్యార్థులతోనే రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న కార్యవర్గ సభ్యులు విద్యార్థులు ఆర్ఎస్వైఎఫ్ నాయకులు ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కుందుర్పి విద్యుత్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న పంపావతి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. మండల కేంద్రంలోని విద్యుత్ కాలనీ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న పంపావతి గత కొంతకాలంగా ఆనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం బెంగళూరు వెళ్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన మృతి పట్ల ఏపీటీఎఫ్ జోనల్ అధ్యక్షులు బొమ్మయ్య, ఏపిటిఎఫ్ మండల కమిటీ నివాళులర్పించారు.

# కంపచెట్లు తొలగింపు

పామిడి, మేజర్ న్యూస్ : మండలం లోని దేవరపల్లి - అనుంపల్లి గ్రామం వరకూ రోడ్డుకు ఇరువైపులా -ఏపుగా పెరిగిన కంపచెట్లను తొలగించేందుకు గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు, టీడీపీ మండల ఇం ఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్



శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఆదివా రం ఎక్కువేటర్తో తన స్వంత నిధులతో ప్రయాణికులకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు కంపచెట్లను తొలగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దేవదాసు, పురుషోత్తం, రామాంజనేయులు, అర్జున్, వెంకటరాముడు, హొటల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పామిడిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

పామిడి, మేజర్ న్యూస్ : భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ కార్యాలయంలో కం ట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మినారాయణరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రానున్న మూడు రోజుల పాటు భారీ వర్ష సూచన ఉండడంతో ఈ కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేశామన్నారు. విపత్కర పరిస్థితులలో ప్రజలందరూ తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నాము అన్నారు ఎలాంటి ఆపదసంభవించిన. 99123 68697. 9963629648. 770350234. 7702168296. సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1980-81 విద్యా సంవ త్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పించి మృతి చెందిన 15మంది ఉపాధ్యాయులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఒకరికొకరి యోగక్షేమాలను అడిగి తెలు సుకున్నారు. నాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందోత్సాహాల నడుమ గడి పారు. ప్రస్తుతం ఎవరెవరు ఏయే రంగాల్లో స్థిరపడ్డారో పరిచయం చేసుకుంటూ ఒకరికొకరు సహాయ సహకారాలు అందజేసుకుంటూ ముందుకు సాగాలని తెలియజేశారు. పూర్వ విద్యార్థులందరూ సామూహిక భోజనాలు చేశారు.

## పూర్వ విద్యార్థుల అపురూప సమ్మేళనం
### మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండల కేంద్రం కాటా వెంకటప్ప జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1956 - 1969 మధ్యకాలంలో ఎస్ఎస్ఎల్సి చదివిన పూర్వ విద్యార్థులు ఒకచోట కలుసుకొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఆదివారం వజ్రకరూరు కె.వి. జెడ్.పి ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయురాలు స్వర్ణలత అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దాదాపు ఆరు దశాబ్దాల తరువాత పూర్వ విద్యార్థులు కలుసుకుని ఒకరి నొకరు తమ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. 1956 - 1969 మధ్య కాలంలో ఎస్. ఎస్.ఎల్.సి చదివి సమ్మేళనం లో పాల్గొన్న వారందరూ వృద్ధులే.అందులో ఉద్యోగ విరమణ పొందిన వారు ఉన్నారు.దేశం లో ఎక్కడెక్కడో స్థిరపడినవారు తమ అవసానదశలో ఇక్కడ కలిసి తమ ఆత్మీయతను పంచుకోవడం కొసమెరుపు.వీరందరూ ఆరోజుల్లో పాఠశాలలో జరిగిన సంఘటనలను నెమరు వేసుకున్నారు. ఏ ఉపాధ్యాయుడు ఈ విధంగా మందలించే వారో ఒకరినొకరు చెప్పుకుంటూ సంతోషంగా గడిపారు. పాఠశాలలో గత స్మృతులను తిరిగి నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం సమాజంలో వృద్ధులు పడుతున్న ఇబ్బందులు, రోగాలకు వినియోగిస్తున్న మందులు, ప్రభుత్వం సీనియర్ సిటిజన్స్ కు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు సబంధించి పలువురు అవగాహన కల్పించారు. తొలుత పూర్వ విద్యార్థులు, ముఖ్య అతిధులతో కలిసి మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలామ్ శిలావిగ్రహాన్ని ఆవిష్కరించారు. చివరిగా తమ స్వీయ బృంద చిత్రాన్ని తీయించుకొని పదిలం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కసాపురం హెచ్ఎం నాగేంద్రప్ప, ఎంఈఓ ఎర్రిస్వామి, ఎం ఈ ఓ 2 తిమ్మప్ప, సామాజికవేత్త బెం జిమెన్ ముఖ్యులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు.





# పర్యావరణ హితం కోసం మొక్కలను నాటాలి..

### మూడవ పట్టణ సిఐ గౌని గోపాలుడు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ రాజీవ్ కాలనీ నందుగల శిల్పారామం ఉప ముఖ్యమంత్రి ,పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సందేశం మేరకు వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ టు ప్రగతి పదం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మూడవ పట్టణ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గౌని గోపాలుడు, జిల్లా అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ మల్లికార్జున, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఎం. విష్ణు ప్రియ , ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు జగ్గా రఘు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ప్రతి ఇంటి ముందర బహిరంగ ప్రదేశాలో విరివిగా మొక్కలు నాటి వనాలుగా వాటిని తీర్చిదిద్దాలని ఈ గొప్ప కార్యక్రమాన్ని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కలను నాటి వాటిని పరిరక్షించి ప్రకృతి ను సుందరంగా మలుచుకోవడం మన బాధ్యతని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ ఆర్ ఎడ్యుకేషన్ కార్యదర్శి నాగ శివ, ఇండియన్ రెడ్ క్రాస్ వాలంటీర్ మహేంద్ర ధోని, కేంద్రీయ విద్యాలయ విద్యార్థి ఎస్ .నవని, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ కురబ జయ మారతి, దివ్య తేజ, శ్రీకాంత్ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తేజస్విని, అమృత, ఎర్రి స్వామి పాల్గొన్నారు.

# శ్రీ గౌరసంద్రం మారెమ్మ దేవత వార్షిక పూజోత్సవం





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సర భాద్రపద శుద్ధ పాడ్యమి మంగళవారం బెలుగుప్ప గ్రామం నందు కొలువుదీరిన తల్లి సకల సంపత్ప్రదాయిని అయిన శ్రీ గౌర సంద్ర మారెమ్మ దేవత ఆలయంలో మారెమ్మ దేవతకు వార్షిక పూజోత్సవ కార్యక్రమంలో భాగంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కావున దేవి ఉపాసకులు, భవానీ దీక్షాపరులు, అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ జగజ్జనని మారెమ్మ దేవత కృప ఆశీర్వాదములు పొందగలరని తెలిపారు. కార్యక్రమం వివరాలు మంగళవారం ఉదయం ఏడు గంటలకు ధ్వజ రోహణం 8:15 కు అభిషేకం 8:45 వరకు అష్టోత్తర శతనామార్చన 8:45నుండి కండోల స్వీకారం( మెరివణి బుట్టను తెచ్చుట) 9:15 నుండి శ్రీ పోతలింగేశ్వర స్వామి దేవస్థానం నుండి అమ్మవారికి వడ్డీ బియ్యం తెచ్చుట 10:30 నుండి ఒడిబియ్యం సమర్పణ ప్రత్యేక అలంకారము మహా మంగళహారతి 11గంటల నుండి పురవీధుల గుండా అమ్మవారి ప్రభ ఊరేగింపు మధ్యాహ్నం ఒక గంట నుండి అన్న ప్రసాద వితరణ, సాయంత్రం ఆరు గంటలకు సామూహిక కుంకుమార్చన మంగళహారతి రాత్రి 8:30 నుండి భజన కార్యక్రమాలు నిర్వహించబడునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కావున అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కలు తీర్చుకోవాలన్నారు.




# మాయా సొసైటీలో గందరగోళంగా డిపాజిటర్లు..




▸▸ మొదటి పేజీ తరువాయి

అక్రమార్జనకు మార్గంగా చేసుకున్న కొందరు మాయ సొసైటీ పాలకవర్గ ముసుగులో పేట్రేగిపోతున్నారు. ఫలితంగా ప్రభుత్వానికి రావాల్సిన డబ్బును పక్కదారి పట్టిస్తూ... ఏడాది కాలంలోనే లక్షలకు పడగలెత్తారు. ఒక సంవత్సర కాలం లోనే కొందరు పాలకవర్గ సభ్యులు ఇళ్ల స్థలాలను ఖరీదైన కార్లను కొనుగోలు చేయడం పట్ల తోటి ఉద్యోగులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఏడాదిలోనే పాలకవర్గానికి ఇంత అక్రమాదాయం ఉంటే ఐదేళ్ల కాలంలో కోట్లాది రూపాయలు దోచుకున్నా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని విద్యుత్ ఉద్యోగులు అంటున్నారు. వాస్తవానికి విద్యుత్ ఉద్యోగుల సొసైటీ నిబంధనల ప్రకారం ఉద్యోగులే డిపాజిట్లు చేయాలి. అలాంటిది బయట వ్యక్తుల తో కూడా డిపాజిట్లు చేయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకసారి దీనిని ఇన్కమ్ టాక్స్ అధికారులు తమదైన శైలిలో విచారిస్తే మరిన్ని నిజాలు వెలుగు చూసే అవకాశం ఉంది. 2023 మార్చి నెలలో ఇన్కమ్ టాక్స్ సొసైటీకి రూ. 7 కోట్లు కట్టాలని నోటీసు ఇచ్చారు. అయితే పాలకవర్గం వచ్చాక ఇన్కమ్ టాక్స్ అధికారులకు పెద్ద మొత్తంలో డబ్బు ఇచ్చి మేనేజ్ చేసి రూ.7 కోట్లు ప్రభుత్వానికి వచ్చే డబ్బుని ఎగ్గొట్టినట్లు సభ్యులే చెవులు కొరుక్కుంటున్నారు. కొందరు తమ స్వార్థం కోసం సొసైటీ కి చెందిన కోటి రూపాయలు వృధా చేశారని, దీనిపై ఇన్కమ్ టాక్స్ అధికారులు ఏసీబీ అధికారులు పూర్తి విచారణ చేయాలని విద్యుత్ ఉద్యోగులు పట్టుబడుతున్నారు. ఇన్కమ్ టాక్స్ అధికారులు ఎందుకు ఈ సొసైటీని పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదని ఇకనైనా వారు మొద్దు నిద్ర వీడి ఇన్కమ్ టాక్స్ శాఖపై వస్తున్నది ఆరోపణలా.. అపవాదులా లేక వాస్తవాలా స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

### నామమాత్రపు ఆడిట్..

### జిల్లా కలెక్టర్ విచారణ కమిటీ వేస్తారా..?

ప్రతి ఏడాది జిల్లా కోపరేటివ్ సొసైటీస్ వారు ఆడిట్ చేయాల్సి ఉంటుంది. అయితే నామ మాత్రపు ఆడిట్ చేస్తున్నారని పలువురు సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సభ్యులపై పెత్తనం చెలాయిస్తున్న పాలకవర్గంపై ఇన్కమ్ టాక్స్, ఏసీబీ, ఆడిట్, జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా జిల్లా కలెక్టర్ విచారణ కమిటీ వేయించి, అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ కి చెందిన కొందరు డిమాండ్ చేస్తున్నారు.

### వసూలు కాని రుణాల సంగతేమిటి..?

అనంతపురం జిల్లాలో విద్యుత్ ఉద్యోగులకు మాత్రమే రుణాలు ఇవ్వడం జరుగుతుంది. కానీ సొసైటీలోని కొందరి స్వార్థం వల్ల ఇతర జిల్లాలకు రాష్ట్రాలకు చెందిన వారికి కూడా రుణాలు మంజూరు చేసినట్లు తెలిసింది. వసూలు కాని రుణాలను ఎందుకు పట్టించుకోవడం లేదో పాలకవర్గం స్పష్టం చేయడం లేదు. అసలు ఈ విషయంలో పాలకవర్గం హస్తం ఏమైనా ఉందా? అన్న ప్రశ్నలకు సమాధానం కరువైంది.



# హిందువులంతా ఐక్యంగా ఉండాలి

### గోవధ అక్రమ రవాణా అరికట్టాలి

### విశ్వహిందు పరిషత్ అధ్యక్షులు డోన్ రవి చంద్ర

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** హిందువులంతా ఐక్యంగా కలిసిమెలిసి ఉండడం వల్లనే హిందుత్వం నిలబడుతుందని అందరూ కలిసికట్టుగా ఉండాలని విశ్వ హిందు పరిషత్ అధ్యక్షులు డోన్ రవిచంద్ర అన్నారు. ఆదివారం స్థానిక శ్రీ చిక్కనేశ్వర స్వామి కళ్యాణమండపం నందు విశ్వహిందూ పరిషత్ సమస్త షష్టిపూర్తి ఉత్సవాలు మరియు హిందూ బంధువుల ఆత్మీయ సమావేశం ఈ సందర్భంగా గోపూజ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిందు పరిషత్ అధ్యక్షులు డోన్ రవిచంద్ర మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ అనే సంఘం మనకోసం మన పిల్లల కోసం హిందువుల కోసం పుట్టిందన్నారు దీన్ని కాపాడుకోవడం మన అందరి భుజాలపైన ఉందన్నారు ఈనాటి కాలంలో వేరే మతాలు కొన్ని చేస్తున్న హిందూ మతానికి వ్యతిరేకంగా చేస్తున్న పనులను హిందుత్వానికి వ్యతిరేకంగా చేస్తున్న పనులను తిప్పి కొట్టాలంటే హిందువులంతా ఏకంగా ఐక్యంగా ఉండాలన్నారు. గోవు మనకి తల్లి వంటిదని అలాంటి గోవును హిందువులంతా పూజించాలన్నారు. గో వధను అక్రమ రవాణాను కనేకల్లో జరుగుతున్నాయని మా దృష్టికి రావడంతో చాలావరకు గో అక్రమ రవాణా అరికట్టామన్నారు. విశ్వ విందు పరిషత్ అంటే ఏ పదిమంది 20మంది కాదు సమస్త హిందువులంతా కలిస్తేనే విశ్వహిందూ పరిషత్తు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ బజరంగ్దళ్ కో కన్వీనర్ కసాపురం రవి, కనేకల్ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు డోన్ రవిచంద్ర, ఉపాధ్యక్షులు దత్తా తిప్పే స్వామి, కార్యదర్శి బారిక నాగరాజు, గజ్జల శ్రీనివాస్, కె చిక్కన్న ఎక్స్ సర్పంచ్ మృత్యుంజయ శాస్త్రి, గంగాధర, మీసాల రవి, నాగభూషణం, కార్యనిర్వాహకులు హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.




# కన్నుల పండువగా కూచిపూడి రంగ ప్రవేశం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :**

నగరంలోని విద్యుత్ నగర్లోని పంచముఖ ఆంజినేయస్వామి మందిరంలో ఆదివారం “విజయ సింధూరి” రంగస్థల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి రంగ ప్రవేశం కన్నుల పండుగగా జరిగింది. కుమారి జెనీషా రెడ్డి, కుమారి ఈ దేవాంక్షిత, కుమారి మోక్ష శ్రీ, కుమారి యశస్విని, మరియు కుమారి తనుశ్రీల అభినయంతో వేదిక ప్రాంగణం కరతాల ధ్వనులతో నిండిపోయింది. జెనీషా, నవర సాభినయం, దేవాన్షితు కృష్ణ శబ్దం,యశస్విని, తిల్లానా,మోక్ష శ్రీదశావతార శబ్దం,తనుశ్రీ, గణపతి కౌతం, అభినయించిన కూచిపూడి నాంది, తరంగం ప్రేక్షకులను అలరించాయి. కూచిపూడి కళా కేంద్రం నిర్వహించిన ప్రముఖ నర్తకి జ్యోతి గల్ గలి దీప ప్రజ్వలనతో ప్రారంభమైనది.

భారతీయ నృత్య సంస్థాన్ హైదరాబాద్ తరపున ప్రముఖ నాట్య కళాకారిణి కుమారి యామిని ఓరుగంటి న్యాయ నిర్ణీతక వ్యవహరించి కళాకారులకు యోగ్యతా పత్రాలను అందజేశారు. ఆలయ ధర్మకర్తలు మోహన్ రావు , వేణుగోపాల్ పిల్లలను ఆశీర్వదించారు. కూచిపూడి కళా కేంద్ర కళాకారులు రాధాకృష్ణ శివ స్తుతి నాట్యాలతో ప్రేక్షకులని అలరించారు. ఈ కార్యక్రమం శ్రీదేవి నిర్వహించగా అనిత వందన సమర్పణ చేశారు. కార్యక్రమానికి గురువు నటరాజ కృష్ణమూర్తి నట్టువాంగం శ్రీదేవి భరత్ గాత్రం కుమార్ మృదంగం నందకుమార్ వయోలిన్ మేకప్ మస్తాన్ వలి సహకారమందించారు.

## సోమలాపురం సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన ఇన్‌చార్జ్ డిడి కుష్బూ కొఠారి



**డి హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని సోమలాపురం సాంఘిక సంక్షేమ వసతిగృహన్ని ఇంచార్జ్ డిడి కుష్బూ కొఠారి ఆదివారం ఆకస్మికంగా పరిశీలించారు. అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వసతి గృహంలో భవనాలను పరిశీలించి, సంక్షేమ వసతిగృహధికారి శ్రీనివాసులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి డిడి మాట్లాడుతూ ఎక్కువ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ వసతి గృహంలో ఉండే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. ముందస్తు లో భాగంగా వసతి గృహాన్ని పరిశీలించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వసతి గృహంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డిడి వసతి గృహ అధికారికి వివరించింది. కార్యాలయంలో పలు దస్త్రాలను పరిశీలించారు.

## వర్షాల కారణంగా వైద్య సేవలు కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్

### – డిఎం అండ్‌హెచ్‌ఓ.డాక్టర్ ఈబీ దేవి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా వర్షాలు, వరదల నేపథ్యంలో ఆరోగ్య సమస్యలు ఏర్పడుతవన్న ముందు జాగ్రత్తతో రాష్ట్ర ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో 24/7 ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా పాముకాట్లుకు గురైన, గర్భిణీ స్త్రీలు కు వైద్య సేవలు అవసరమైన, విద్యుత్ షాక్ గురైన, మరి ఏ ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే ఫోన్ నెంబర్ 08554-277434 కు 24 గంటల్లో ఏ సమయంలో అయినా ప్రజలు ఫోన్ చేసి వైద్య సేవలు,సలహాలు, సూచనలు, పొందాలని కోరారు. ఈ మేరకు ఎక్కడికక్కడ వైద్య సేవలు అందించడానికి జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్య కేంద్రాలు అధికారులకు,సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

## ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**– విద్యార్థుల ప్రతిభ పురస్కారాల మహోత్సవ కార్యక్రమం**

**– హాజరైన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల, సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి**



మడకశిర,మేజర్ న్యూస్: స్థానిక పట్టణం లోని యాదవ కళ్యాణ మండపం వద్ద ఆదివారం ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల హాజరు అయ్యారు..అనంతరం వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యాదవ కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన విద్యార్థుల ప్రతిభా పురస్కారాల మహోత్సవాల లో భాగంగా విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు వారు అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, శ్రీ జపానంద స్వామి, హాజరై స్వామి, చిక్కపయ్య , మాజీ కాపు కార్పొరేషన్ చైర్మన్ మురళి రాధాకృష్ణ ,మద్దనకుంటప్ప, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సంస్థలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల మంజూరు ప్రక్రియను రద్దు చేయాలి

### – ఏఐటీయూసీ జిల్లా ఉపప్రధాన కార్యదర్శి ఏ.మల్లికార్జున




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు ప్రక్రియను రద్దు చేయాలని జిల్లా ఆటోడ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక టవర్ క్లాక్ వద్ద ఆటోడ్రైవర్లు నిరసన తెలిపారు. ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున అనంతపురం ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు హాజరై మాట్లాడుతూ ఇప్పటి వరకు వాహనాల ఫిట్‌నెస్‌ల సర్టిఫికెట్ల జారీకు రవాణా శాఖకు వెళ్లి పొందేవారన్నారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఫిట్నెస్ సర్టిఫికెట్ల జారీ చేయుట ప్రైవేట్ సంస్థలకు అప్పగించడంతో ,వాహన యజమానులకు తీవ్ర నష్టం కలిగే పరిస్థితులు ఉన్నాయన్నారు.ఆటోమేటెడ్ ఫిట్నెస్ సర్వీస్ సెంటర్లలో 13 రకాల టెస్టులు చేయవలసి ఉంటుందని, ఇప్పటికే ఆటోమేటెడ్ డ్రైవింగ్ లైసెన్స్ ట్రాక్ ఏర్పాటు చేస్తే 75 శాతం ఫెయిల్ అవుతున్నారన్నారు. ప్రభుత్వం పునరలోచన చేసి ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు సురేష్ బాబు ,శ్రీనివాసులు ,నరసింహులు గోవిందు, భాష, భాగ్య లక్ష్మి ,అస్మత్ ,అమిద ,ఆచారి నాయక్ పాల్గొన్నారు.

## ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేసి రైతులను ఆదుకోవాలి

### – ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సి.మల్లికార్జున



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ సిఫారసుల మేరకు 50 శాతం గిట్టుబాటు ధరకు అదనంగా కలిపి మద్దతు ధర ప్రకటించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున కోరారు. అఖిల భారత కిసాన్ సభ పిలుపు మేరకు జాతీయ కోరికల దినోత్సవం సందర్భంగా ఆదివారం మన్నీల గ్రామంలో జిల్లా ఏపీ రైతు సంఘం రాప్తాడు నియోజక వర్గ కార్యనిర్వాహక అధ్యక్షుడు వెంకటరాముడు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు పి రామకృష్ణ హాజరై రైతు సంఘం జెండానుఆవిష్కరించారు. మల్లికార్జున మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సమస్యలు గుర్తించి పోరాటానికి ఆయన పిలుపునివ్వడం జరుగుతుందన్నారు. భారతదేశం బ్రిటిష్ వారు పాలిస్తున్న కాలంలో 1936 ఏప్రిల్ ఒకటో తేదీన భారతదేశ సంగ్రామంలో తో పాటు రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఏపీ రైతు సంఘం అఖిలభారత కిసాన్ సంఘం ఏర్పాటు చేశారన్నారు. డాక్టర్ ఎంజీ రంగా నేతృత్వంలో ఏర్పాటైన అఖిలభారత కిసాన్ సభ సెప్టెంబర్ ఒకటి తేదీన జాతీయ కోరికల దినోత్సవంగా ప్రకటించారన్నారు. నాటి నుంచి నేటి వరకు సెప్టెంబర్ ఒకటో తేదీ కోర్కెల దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడాలన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన రాష్ట్ర సంఘం కార్యనిర్వహణ అధ్యక్షుడు వై. ఎల్ రామాంజినేయులు, ఏపి రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చలపతి ,కార్యదర్శి బుల్లె నగేష్ , ఏపి రైతు సంఘం నాయకులు నారాయణ స్వామి,పొలన్న , వెంకటరాముడు , సుబ్బారాయుడు , పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

### బాలకృష్ణ సినీ రంగ ప్రస్థానం

## స్వర్ణోత్సవ సంబరాలు



**హిందూపురం మేజర్ న్యూస్:** నందమూరి బాలకృష్ణ సినీ రంగ ప్రస్థానం లో 50 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూపురం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్వర్ణోత్సవ సంబరాలు జరుపుకున్నారు. స్థానిక చిన్న మార్కెట్ నందు పేదలకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సినీ రంగంలో నందమూరి బాలకృష్ణ బాల నటుడు నుండి నేటి వరకు కూడా అనేక పాత్రల్లో నటించి ప్రేక్షకులకు వినోదాన్ని పంచారు.అలాగే ఎన్నో జానపద ,పౌరాణిక ,సాంఘిక చిత్రాల ద్వారా అద్భుతమైన నటనతో గొప్ప సందేశాన్ని అందించి సినీ పరిశ్రమలో తనకు గొప్ప స్థానాన్ని నిలుపుకున్నారన్నారు. అలాగే రాజకీయ రంగంలో కూడా బాలయ్య బాబు హిందూపురం నియోజకవర్గానికి మూడుసార్లు శాసనసభ సభ్యుడిగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తో పాటు సొంత నిధులతో సేవా కార్యక్రమాలు చేయడం తో ప్రజల హృదయాల్లో నిలిచారన్నారు. ఆయన సినీ రాజకీయ రంగంలో శక్తి సామర్థ్యాలను ఆ భగవంతుడు ప్రసాదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్ మాజీ వైస్ చైర్మన్ జేపీకే రాము, కౌన్సిలర్ నాగేంద్రమ్మ ,నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు హిదాయతుల్లా నాయకులు బిఎన్ మూర్తి, పాండు, ఆటో సంజీవ, టైలర్ గంగాధర్, లక్ష్మీ నారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### – తహసిల్దార్ రంగనాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : భారీ వర్షాలు మూలం గా మండలం లో అప్ర మత్తంగా ఉండేందుకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం తహసిల్దారు రంగనాయకులు అధ్య క్షతన మండల స్థాయి సమన్వయ కమిటి సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో అన్ని శాఖల అధికా రులు సమన్వయం తో పని చేసి మండలంలో ప్రజలుకి సైక్లోన్ (తుఫాను ) పై అవ గాహన కల్పిస్తూ అప్రమత్తం చేయాలనీ సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామ స్థాయిలొ గ్రామ సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించి అప్రమత్తంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ తహసిల్దార్ దేవేంద్ర నాయక్, ఏవో రామ చంద్రారెడ్డి, ఏఎస్ఐ సురేంద్ర, ఇరిగేషన్ అధికారిని అనీల, గ్రామీణ నీటి సరఫరా అధికారని శశికల, ఏఈపిఆర్ గుర్రాజు గుప్తా, గ్రామ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పైప్ లైన్ మరమ్మతులు

**మడకశిర,మేజర్ న్యూస్:** స్థానిక మండల పరిధిలోని జమ్మనిపల్లి గ్రామం లో తాగునీటి పైప్ లైన్ పగిలిపోవడంతో గ్రామం లో నీటి సమస్య ఏర్పడిందని స్థానిక ప్రజలు తెలిపారు .ఈ విషయాన్ని గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ పుట్ట మ్మ,పంచాయతీ సెక్రటరీ సావిత్రి కి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి, పైప్ లైన్ మరమ్మత్తులు చేయించి గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యను తీర్చారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ పుట్టమ్మ,సెక్రటరీ సావిత్రి, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి గురైన కారు స్వాధీనం... ఇద్దరు నిందితుల అరెస్ట్

### – సీఐ యతీంద్ర



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో సాయినగర్ లో గత వారం రోజుల క్రితం చోరీ ను దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఈ కారును స్వాధీనం చేసుకొని దానికి సంబంధించి ఇరువురు నిందితులను అరెస్టు చేసినట్లు ఆదివారం పట్టణ సీఐ యతేంద్ర తెలిపారు. స్థానిక సాయి నగర్ పాత పోస్ట్ ఆఫీస్ వీధికి చెందిన విజయసింహా అనే వ్యక్తి తన మారుతి ఏపీ 39 ఎంఎఫ్ 6263 కారును ఇంటి ముందు నిలిపి ఉండగా గత బుధవా రం రాత్రి గుర్తుతెలి యని వ్యక్తులు కారును అపహరిం చుకొని పోయారు. కారు చోరీ జరిగిన సంఘటన ను స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. ఎస్పీ రత్న ఆదేశాల మేరకు డిఎస్పి శ్రీనివా సులు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేపట్ట డం జరిగింది. నిందితుల కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వాహనం వెళ్లిన రహదారిని గుర్తించ డానికి చుట్టుప్రక్కల గల సీసీ కెమెరాలు పరిశీలించి, పలుచోట్ల గాలింపులు చేపట్టి అనుమానితుల కదలి కలపై నిఘా ఉంచడం జరిగిందన్నారు. శనివారం తనకు వచ్చిన సమాచారం మేరకు పట్టణ శివారు లోని దొరిగల్లు రోడ్డు ఫ్లైఓవర్ వద్ద దొంగ లించబడ్డ కారును, దీనికి పాల్పడిన నిందితులైన బాబ్జాన్, సురేష్ అనే వ్యక్తులను అదుపులోకి తీసు కోవడం జరిగిందన్నా రు. తమ దర్యాప్తులో నిందితులు కారును బెంగళూరుకు తీసు కొని వెళ్లి అమ్ముకొని సొమ్ము చేసుకోవడానికి ప్రయత్నించినట్లు తెలిపారు . దొంగలించ బడ్డ కారు విలువ సుమారు ఆరు లక్షల అరవై మూడు వేల రూపాయలు ఉంటుం దన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను రిమాం డ్ కు తరలించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విధులకు హాజరవుతారా..లేదా?

**-మునిసిపల్ కమిషనర్ రాకపై ధర్మవరంలో టెన్షన్ టెన్షన్**
**-పరిటాల శ్రీరామ్ ఘాటు వ్యాఖ్యలతో వెనకడుగు వేసినట్లేనా**
**-వస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది**
**-హెచ్చరిస్తున్న టిడిపి శ్రేణులు**

**ధర్మవరం మేజర్ న్యూస్:** వివాదాస్పద కమిషనర్ గా ముద్రపడిన మల్లికార్జున సోమవారం విధులకు హాజరవుతారా? లేదా? అన్నది ప్రశ్నార్ధకగా మారుతోంది. కమిషనర్ మల్లికార్జున రాకను ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వైసిపి అయామ్ లో టిడిపి శ్రేణులపై రెచ్చిపోయి ఆర్థికంగా కష్టనష్టాలకు గురిచేయడమే కాక వైసిపి కండువాలు కప్పుకుంటేనే లేదంటే మీ ఇల్లు కూల్చేస్తాం మీ ఇంటికి అప్రూవల్ ఇవ్వమంటూ వేధింపులు గురి చేసినట్లు టిడిపి వర్గాలు ఆరోపిస్తున్నాయి. నాడు ఎంతో ఇబ్బంది పెట్టిన వ్యక్తి. ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే రెండోసారి మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకోవడం పట్ల పరిటాల శ్రీరామ్ లో ఆగ్రహం కట్టలు తెంచుకున్నట్లు తెలుస్తోంది. బాధితులు తీసుకున్న తర్వాత మాటవరసకైనా పరిటాల శ్రీరామ్ ను కలవకపోవడంతో మరింత ఆగ్రహాన్ని గురి చేసినట్లు తెలుస్తోంది. దీంతో. పరిటాల శ్రీరామ్ తీవ్రంగా పరిగణిస్తున్నట్లు సమాచారం. కమిషనర్ విధులకు హాజరైతే నేనే నేరుగా వెళ్లి కాలర్ పట్టుకుని బయటకు ఈడ్చి కెళ్తానని కార్యకర్తల సమావేశంలో హెచ్చరించారు. అన్నంత పనే చేయడానికి శనివారం శ్రీరామ్ ధర్మవరం వచ్చినప్పటికీ కమిషనర్ బాధ్యతలు చేపట్టిన వెంటనే కలెక్టర్ను కలవాలని పుట్టపర్తికి వెళ్లినట్లు తెలుస్తోంది. తిరిగి కార్యాలయానికి వస్తే అనుకున్నట్లుగానే చేయడానికి సన్నద్ధమయ్యారు. విషయాన్ని పసిగట్టిన కమిషనర్ కార్యాలయానికి వెళ్లకుండా గెస్ట్ హౌస్ కి వెళ్లి అటు తరువాత అనంతపురం వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. కమిషనర్ గా విధులు నిర్వహిస్తే టిడిపి హెచ్చరికతో లాండ్ ఆర్డర్ దెబ్బతింటుందని ఆందోళనలో పోలీస్ వర్గాలున్నట్లు తెలుస్తోంది. దీంతో పోలీసు ఉన్నతాధికారి జోక్యం చేసుకొని కమిషనర్ తో చర్చలు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం. మీరు విధులకు హాజరైతే మిమ్మల్ని అడ్డుకునేది అధికార పార్టీ వారే కాబట్టి లాండ్ ఆర్డర్ దెబ్బతినే అవకాశం ఉంటుందని హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఇక్కడ విధులు నిర్వర్తించాలనుకుంటే ముందుగానే సంప్రదింపులు జరిపి రావాల్సిందని ఇలా రావడం వల్ల అందులో కొందరి ఈగో దెబ్బ తినే అవకాశం ఉంటుందని పేర్కొన్నట్లు




సమాచారం. ఇది ఎక్కడికి దారి తస్తుందోనని వారు కమిషనర్ కు వివరించినట్లు సమాచారం. దీంతో కమిషనర్ అంతర్ మతనంలో పడినట్లు తెలుస్తోంది. అక్కడికి వెళ్లి ఇబ్బందులు పడే కంటే మరోచోటికి వెళ్తే ఎలా ఉంటుందన్న ఆలోచనలో ఉన్నట్లు కొందరు ముఖ్యులు పేర్కొంటున్నారు.

**పరిటాల వ్యాఖ్యలతో వెనుకడుగు వేసినట్లేనా..**

గత ప్రభుత్వంలో కమిషనర్ గా పనిచేసి ఎన్నో అక్రమాలు అవినీతి తో పాటు వైసీపీకి తొత్తుగా మారిన కమిషనర్ మల్లికార్జున తిరిగి రెండోసారి ధర్మవరానికే రావడం పట్ల పరిటాల శ్రీరామ్ తీవ్రస్థాయిలో ఆగ్ర వ్యక్తం చేశారు. 2021-23 మధ్య మూడేళ్ల పాటు కమిషనర్ ఉన్న మల్లికార్జున టిడిపి నాయకులను ఎన్నో కష్ట నష్టాలకు గురి చేశారని వైసీపీ కండువా వేసుకుంటేనే మీ ఇంటికి అప్రూవల్ ఇస్తాం లేదంటే కట్టిన ఇంటిని సైతం కూల్చేస్తాం అంటూ మానసిక క్షోభకు గురి చేశారని ఆయన కార్యకర్తల సమావేశంలో పేర్కొన్నారు. రిజర్వ్ స్థలాలు రోడ్డు పక్కన ఉండే ఎంతో విలువైన స్థలాలు భూములే కాకుండా తుంపర్తి వద్ద టీడీపీ అయామ్ లో 6000 పట్టాలు ఇస్తే కమిషనర్ రాగానే వాటిని తొలగించి వైసీపీలోని నాయకులకు ఒక్కొక్కరికి 100 చొప్పున పంచి పెట్టారని ఆయన విమర్శించారు. వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు ఎన్డీఏ కూటమి మధ్య చిచ్చు పెట్టడానికి కుట్రలు కుతంత్రాలు పన్నుతన్నారని వాటిని ఆదిలోనే తుంచి వేయాలని ఆయన పేర్కొన్నారు. అవసరానికి టిడిపి బిజెపి జనసేన మెట్లు తొక్కడం తిరిగి ఎన్నికల టైం రాగానే వెళ్లిపోవడానికి ఎందరో వస్తున్నారు అన్నారు . అలాంటి వారిపై జాగ్రత్తగా ఉండాల్సిన బాధ్యత ఎన్డీఏ కూటమి నాయకుల పైనే ఉందన్నారు. కాగా పరిటాల శ్రీరామ్ తీవ్ర హెచ్చరికలతో ధర్మవరంలో బాధ్యతలు నిర్వర్తించడాన్ని కమిషనర్ విరమించుకున్నట్లు సమాచారం. అయితే ఎన్డీఏ కూటమిలోని కొందరు వ్యక్తులు కమిషనర్ మల్లికార్జున ను ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. మల్లికార్జున స్థానంలో సత్యనారాయణ మూర్తి కమిషనర్గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు మున్సిపల్ వర్గాల ద్వారా తెలుస్తోంది.

# 4న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**-కరపత్రాలను విడుదల చేస్తున్న యువర్స్ ఫౌండేషన్**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని యువర్సేపౌండేషన్ ఆధ్వర్యంలో కడపకు చెందిన నేత్రాలయ ఐ క్లినిక్, పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో ఈనెల 4న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న యువర్స్ పౌండేషన్ అధ్యక్షుడు శీలా నాగేంద్ర, ఉపాధ్యక్షులు సుంకు. సుకుమార్లు సూచించారు. ఈ మేరకు నేత్రాలయ క్లినిక్లో ఉచిత కంటి వైద్యశిబిరానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ వైద్యశిబిరం ఎన్టీఆర్ సర్కిల్లోని నేత్రాలయ ఐక్లినిక్లో నిర్వహించడం జరుగుతుంది. కావున కంటిచూపు మందగించిన వారు సద్వియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యువర్స్ఫౌండేషన్ ప్రతినిదులు డాక్టర్ సుబ్బారావు, బండ్లపల్లిరంగనాథం,చాంద్ బాషా, రాధాకృష్ణ, శ్రీకాంత్ర రెడ్డి,



రామాంజినేయులు ఉన్నారు.

# పట్టు చీరల డబ్బులు ఇప్పించండి

**- ధర్మవరం వ్యాపారి ఆవేదన**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా తిరుపతి నియోజకవర్గంలోని చంద్రగిరికి చెందిన కందుకూరి గాయత్రి నమ్మకంగా వ్యాపారం చేస్తూ నన్ను 50లక్షల వరకు మోసం చేసిందని ధర్మవరం వస్త్ర వ్యాపారి ముత్తు శక్తి సాయి కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలుగా పట్టు చీరలను గాయత్రి తీసుకుంటూ నమ్మకంగా వ్యాపారం చేసేదని, ఇటీవల కొన్ని నెలల కిందట తాను ధర్మారం నుంచి పట్టుచీరలను గాయత్రీ కి ఇవ్వడం జరిగిందని తెలిపారు. తీసుకున్న సరుకుకు డబ్బులు తిరిగి చెల్లించకపోవడంతో మోసపోయినట్లు గ్రహించానని తెలిపారు. తదుపరితాను చంద్రగిరి లోని గాయత్రి ఇంటికి వెళ్లడం జరిగిందని, అక్కడ వారం రోజుల



నుంచి పడి కాపులు కాసినా కూడా ఆమె స్పందించకపోవడంతో మీడియాను ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. గాయత్రి ధర్మవరంలో తనతో పాటు మరికొందరిని కూడా మోసం చేసినట్లు వారు వివరించారు. ఇదే తరహాలో తమిళనాడు వ్యాపారులను మోసం చేసి 20 కోట్లు కూడా కాజేసిందని తమిళ నాడు మీడియా కథనాలను చూపించారు. తనకు న్యాయం జరిగేంత వరకు కదిలేది లేదని వారు స్పష్టం చేశారు. ఇంటిముందు నిరసన తెలుపుతూ ఉంటే పోలీసులతో అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. నాకు న్యాయం జరిగేంతవరకు నేను దేనికైనా సిద్ధమని వారు తెలిపారు. ఇలాంటి మోసగాళ్లను ప్రజా పాలకులు, పోలీసులు గుర్తించి శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చేనేత వ్యాపారస్తులకు కూడా తెలుపుతున్నారు.

## నేడు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు

**-కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశాలు జారీ**



**ధర్మవరం మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నేడు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలలు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం లోని విద్యార్థి జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు సెలవు ప్రకటించాలని పిల్లలు పాఠశాలకు వెళ్లకూడదని, ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగినది.

## జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకంను కలిసిన సీఐ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని టూటౌన్ సీఐ రెడ్డప్ప జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిలక మధుసూదన్ రెడ్డి తన వద్దకు వచ్చిన సీఐను గౌరవంగా శాలువా కప్పి సన్మానించారు. తదుపరి చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ టూ టౌన్ పరిధిలో శాంతి భద్రతలకు తన వంతుగా పూర్తి దశలో సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. టూ టౌన్ సిఐ రెడ్డప్ప మాట్లాడుతూ పట్టణాన్ని శాంతి, భద్రతల విషయంలో కఠినంగా ఉంటానని, ప్రజలందరికీ న్యాయం కలిగేలా నా సేవలు కొనసాగిస్తానని తెలిపారు.



## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి !

**ధర్మవరం మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏపీ ఎస్ ఎస్ డి పి, మరియు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ ఆధ్వర్యంలో జిల్లాలో వున్న ఆ నిరుద్యోగ యువతీ యువకులు కొరకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ , తారకరామపురం, గుట్టకింద పల్లి, యందు 3 వ తేదీన జాబ్ మేళా ను నిర్వహిండం జరుగుతుంది.6 కంపెనీల కొరకు ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లమా, డిగ్రీ, పీజీ,పూర్తి చేసి 18 నుంచి 35 సంవత్సరాలు లోపు ఉన్న వారు అర్హులు అని తెలియజేశారు. వీరికి నెలకు 12,000-20,000 రూపాయలు జీతం ఉంటుంది. ఉద్యోగాలకు ఎంపిక అయిన వారు సత్యసాయి జిల్లా మరియు అనంతపురం జిల్లా, హైదరాబాద్, బెంగళూరు లో ఉద్యోగం చేయవలసి ఉంటుంది ఇంటర్వ్యూ కి హాజరయ్యే అభ్యర్థులు తమ బయో డేటా తో పాటు , ఆధార్ కార్డ్, విద్యార్హత పత్రాలు తీసుకొని ఉదయం తొమ్మిది గంటలకి హాజరు కాగలరని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ ఉద్యోగ మేళా కి హాజరై ఉపాధి పొందగలరని కళాశాల ప్రిన్సిపల్ జె.విసురేష్ బాబు , ఏపీ ఎస్ ఎస్ డి పి జిల్లా నైపుణ్యా అధికారి ఎస్. అబ్దుల్ ఖయ్యూం తెలియజేసారు.

## మానవతా సంస్థ నూతన కమిటీ ఏర్పాటు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎన్జీవో హెూం లో మానవతా సంస్థ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హాజరైన సభ్యులందరూ కలిసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీలో అధ్యక్షులుగా సి.చిన్నప్ప, ఉపాధ్యక్షులుగా జగ్గా వేణుగోపాల్, కార్యదర్శిగా సిఎస్. మంజునాథ్, సంయుక్త కార్యదర్శిగా టి. రామకృష్ణ, కోశాధికారిగా ఎస్ చంద్రశేఖర్, డైరెక్టర్లుగా బి. రామకృష్ణ, కే. సాయి ప్రసాద్, జె. నరసింహారెడ్డి, జి. ఆంజనేయ చౌదరి, జి. మనోహర్ గుప్తా, పి. రాంప్రసాద్, గట్టు వెంకటేష్, ఎం. విజయభాస్కర్ (శివ), టి. నారాయణ రెడ్డి, ముఖ్య సలహాదారులుగా జింక చిన్నప్ప ఎంపిక కావడం జరిగింది.



## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి - ఏపీటీఎఫ్

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం మేజర్ న్యూస్: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఏపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ "విద్రోహ చీకటి దినం"గా అభివర్ణిస్తూ ధర్మవరం స్థానిక తహసిల్దార్ కార్యాలయం తమ నిరసనను వ్యక్తం చేశారు.ఏపీటిఎఫ్ సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షులు కే. బలరాముడు సానే రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు కే. బలరాముడు మాట్లాడుతూ... పాత పెన్షన్ విధానం (ఓ పి ఎస్) తప్ప ఏ ఇతర ప్రత్యామ్నాయ విధానాలు మాకు ఆమోదయోగ్యం కాదన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు సానే రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక విద్యకు గొడ్డలి పెట్టు అయిన జీవో నెంబర్ 117 ను మరియు మున్సిపల్ పాఠశాల వ్యవస్థకు ప్రతిబంధకమైన జీవో నెంబర్ 84 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధర్మవరం జోన్ పరిధిలో గల ధర్మవరం పట్టణ మరియు రూరల్ బాధ్యులు ఈశ్వరయ్య శివానంద, వాసు కుమార్, కృష్ణమూర్తి, శంకర్ నారాయణ, నాగప్ప, శ్రీనివాసులు, జగదీష్ , చెన్నే కొత్తపల్లి మండల బాధ్యులు బాలయ్య, దుర్గ ప్రసాద్, సూర్య ప్రకాష్, రామగిరి మండల బాధ్యులు నరసింహులు, బయన్న, బత్తలపల్లి మండల బాధ్యులు గోపాల్,భాస్కర్ మరియు సీనియర్ నాయకులు సత్యనారాయణ, ఓబులేసు, హజ్జే నాయక్, దైల శివయ్య,ఖాజా మొహీబ్, శ్రీనివాసరెడ్డి, చంద్ర, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, పర్వతయ్య,రామకృష్ణ తదితరులు హాజరై నిరసన వ్యక్తం చేశారు.



## తొగటవీర క్షత్రియుల అభ్యున్నతికి నిర్విరామ కృషి

**– నాయకత్వ లక్షణాలను పెంపొందించు కోవాలి – మదనపల్లిలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట**

**కదిరి, మేజర్ న్యూస్:** తొగటవీర క్షత్రియుల అభ్యున్నతి శాయశక్తులా కృషి చేస్తానని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం మదనపల్లి పట్టణంలోని చౌడేశ్వరి కళ్యాణ మండపం నందు తొగటవీర క్షత్రియ సంఘం ఆధ్వ ర్యంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమా నికి తొగవీర క్షత్రియ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు మోడెం వీరాంజనేయప్రసాద్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు, చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ అధ్యక్షుడు పురాణం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బండి పవన్ కుమార్, కోశాధికారి రామిశెట్టి రత్నమయ్య,మోడెం వెంకటరమణ ,ఉప్పు రామచంద్ర,మోడెం సిద్దప్ప,రామిశెట్టి నీలకంఠ,రామిశెట్టి కృష్ణ (కమలామర్రి), బొమ్మిశెట్టి కృష్ణమూర్తి, భువనేశ్వరి సత్య, ప్రభాకర్, మోడెం నాగ రాజులు హాజర య్యారు. సమావేశంలో ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా తొగటవీర క్షత్రియులు అన్నిరంగాల్లో ముందం జ వేస్తున్నారన్నారు. భవిష్యత్తులో మరింత ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు.రాజకీయాల్లో సైతం శాసించే స్థితికి తొగటవీర క్షత్రియులు ఎదగాల న్నారు. మనం దృఢం గా ఉన్నప్పుడే ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు వాటంతటికి అవే వస్తాయన్నారు. ఇవన్నీ జరగాలంటే మనం కలిసికట్టుగా ముందు కు సాగాలని పిలుపు నిచ్చారు. రాజకీయా ల్లో తాను ఎన్నో ఒడిదొడుకులు,కష్టనష్టాలు చవిచూశానని చివరికి అనుకున్నది సాధించానన్నారు.మదనపల్లి పట్టణం నుండి శ్రీరామ్ చిన బాబు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడిగా సమర్థ వంతంగా పనిచేస్తున్నా రని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ వద్ద అతనికి మంచి పేరు ఉందన్నారు.



భవిష్యత్తులో ఆయన ఉన్నత పదవిని అలంకరించాలన్నారు.తనను సన్మానించిన తొగటవీర క్షత్రియ సభ్యులకు పేరుపేరు నా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.అనంతరం శ్రీరామ్ చినబాబు మాట్లాడు తూ తొగటవీర క్షత్రియులు ప్రస్తుతం అన్ని రంగాల్లో స్థిరపడుతూ సగర్వంగా తలెత్తుకుని నిలబడుతున్నారన్నారు.తొగట క్షత్రియులకు రాజకీయంగా ముఖ్య మంత్రి చంద్రబాబు పెద్దపీట వేశారన్నారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.రాజకీయంగా తొగటవీర క్షత్రియులు ఐకమత్యం గా ముందుకు సాగాల్సిన సమయం ఆసన్న మైందని పిలుపు నిచ్చారు. తొగట వీర క్షత్రియుల సంక్షేమం కోసం సంఘం అన్ని విధాల తోడ్పాటును అందిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో పురాణం వెంకట రత్నం, అనంత (సొసైటీ) రామచంద్ర నాగరాజు,వేమయ్య,ఉప్పు శ్రీనివాసులు,శీలం రమేష్, రామలింగయ్య,భోజనపు వెంకట నారాయణ పెద్ద ఎత్తున తొగటవీర క్షత్రియ కుల బాంధ వులు పాల్గొన్నారు.

## హిర్దేహాళ్ ఆంజనేయ స్వామికి విశేషమైన పూజలు

**- తరలి వచ్చిన భక్తులు**



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని హిర్దేహల్ గ్రామంలో వెలసిన ఆంజనేయుడికి రెండు రోజులు పాటు విశేషమైన పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీ మాదిరిగానే చివరి శ్రావణమాస ఆదివారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉండే కొండలో గంగా జలాలు, తీసుకొచ్చి ప్రత్యేక స్వామివారిని అలంకరించారు. శనివారం నుంచి ఆదివారం సాయంత్రం వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారికి కుంకుమార్చన, ఆకు పూజ, పుష్పాలంకరణ, మహా మంగళ హారతి, తదితర ప్రత్యేక పూజలు స్వామి వారికి చేసినట్లు గ్రామ పెద్దలు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు మర్రి స్వామి, జయరాం రెడ్డి, మంజునాథ్, ఎర్రిస్వామి, రమేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నేడు వైఎస్సార్ వర్ధంతికి వైఎస్ఆర్సిపి శ్రేణులు తరలిరండి..

**– జడ్పీటీసీ శివశంకర్ రెడ్డి**



అమడగూరు, మేజర్ న్యూస్ : రైతుబంధువుడు, పేదలపక్షపాతి, మాజీ ముఖ్యమంత్రి మహా నేత వైయస్ రాజ శేఖర్ రెడ్డి15వ వర్ధంతి ఈ నేడు( సోమవారం) మండల కేంద్రంలో మహానేత వైఎస్ రాజ శేఖర్ రెడ్డి విగ్రహం ఎదుట 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు జడ్పీ టీసీ శివ శంకర్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రైతు బాంధవు డు , మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు మండల వ్యాప్తంగా వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతంలోని మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఎదుటవర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.అలాగే వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు కూడా చేపడతామన్నారు. మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతితులు, సర్పం చులు,ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి




కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాల లో కియో జపాన్ షోటో ఖాన్ కరాటే దు అసో సియేషన్ ఇండియా ఆధ్వర్యం లో మాస్టర్ అక్బర్ అలీ నిర్వహిం చిన కరాటేబెల్ట్ ఎగ్జామినేషన్ లో 17 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నా రు. పంచస్ కిక్స్, బ్లాకింగ్స్ , సెల్ఫ్ డిఫెన్స్, టెక్నిక్స్ నాం చాక్ రొటేషన్ టైల్స్ బ్రేకింగ్ కథస్ నిర్వ హించారు. వీరందరికీ కరాటే డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మాస్టర్ అక్బర్ అలీ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు ధ్రువీ కరణ పత్రాలని బెల్ట్స్ ని అందజేశారు. బద్రి, ప్రకాశి, సాయి కార్తీక్, మోక్షిత్ సాయి, ఇషిత, ఎల్లో బెల్ట్ సాధించగా, హానిక, భవ్య, మానస,లోక్షిత సుజిత్, ఉమర్, ఆరెంజ్ బెల్ట్, సాధించారు. మెష్వాద్, ఫైజా గ్రీన్ బెండ్ సాధించారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ మహమ్మద్ రఫీక్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్‌తో వ్యక్తికి తీవ్ర గాయాలు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఈదులపల్లిలో శని వారం రాత్రి పరమేశ్వర్ రెడ్డి అనే వ్యక్తి విద్యుత్ ఘాతానికి గురికాగా తీవ్ర గాయాలపాల య్యాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పర మేశ్వర్ రెడ్డి చిన్నచిన్న మరమ్మత్తులు చేసుకుంటూ జీవనం సాగించేవాడని, అలాగే విద్యుత్ సిబ్బందికి సహాయకారిగా పని చేసేవాడు అన్నారు. శనివారం గ్రామంలోని ఒక గృహాన్ని చెందిన విద్యుత్ వైరు గాలి వానలకు తెగిపోగా మరమ్మత్తు చేయ డానికి ప్రయత్నించా దని, తెగిన విద్యుత్తు వైరు సమీపంలోని ఎల్ టి విద్యుత్తులపై పడిన విషయాన్ని గుర్తించక పోవడంతో తీవ్ర విద్యుత్ ఘాతానికి గురై తీవ్ర గాయాల పాలయ్యాడన్నారు. ప్రమాదాన్ని గుర్తించిన చుట్టుప్రక్కల వారు చికిత్స నిమిత్తం బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రానికి తరలిం చడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లా కేంద్రం లో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



## ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం ప్రభుత్వ వైద్యశాలను ఆదివారం జిల్లా వైద్యాధికారి ఈబి దేవి ఆకస్మిక తనఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో నిట్టూరు గ్రామానికి చెందిన దాసరి లావణ్య అనే గర్భవతిని ఆరోగ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈమె కాన్పు సమయము పది రోజులు ఉన్నదని, అయితే ప్రకృతి విపత్తు తుఫాను కారణంగా నిట్టూరు వంక ప్రభలే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తగా ఈమె కాన్పుకి ఎటువంటి ఆటంకము కలగకుండా ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పరమేశ్వర్, సిబ్బంది రాంప్రసాద్ గౌడ్ జుబేధా, మద్దిలేటి వెంకటలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గోన్నారు.

## ముదిగుబ్బ రూరల్ సీఐను కలిసిన బిజెపి నాయకులు

ముదిగుబ్బ,మేజర్ న్యూస్: ముదిగుబ్బ రూరల్ సీఐగా పదవీ బాధ్య తలు స్వీకరించిన శ్యామ్ రావును ఆది వారం బిజెపి నాయకు లుమర్యాదపూర్వకంగా కలసి పూలమాల లు వేసి అభినందించా రు. రూరల్ సర్కిల్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అధికా రులు, ప్రజాప్రతిని ధులు ప్రజల సహకా రంతో కృషి చేస్తానని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్య క్షుడు సోమల ప్రకాష్, వెంకటేష్, ఫణీంద్ర గౌడ్, బాబు, అనీఫ్, చంద్రశేఖర్, రాములు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నాగేపల్లిలో స్తంభించిన డ్రైనేజ్

**– రోడ్డుపై పారుతున్న మురికి నీరు – పట్టించుకోని అధికారులు**

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోడిపల్లి గ్రామ పంచాయతీ నాగేపల్లి గ్రామంలో ప్రధాన డ్రైనేజ్ మురికి నీరు స్తంభించిపోయి ఆ మురికి నీరు అంతా రోడ్డుపై పారుతున్నడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో ఉన్న ప్రధాన డ్రైనేజి గుండా నివాస ప్రాంతాల వ్యర్థపు నీరు,వర్షపు నీరు వెళ్లాల్సి ఉంటుంది.అయితే గత కొన్ని నెలలుగా డ్రైనేజ్ శుభ్రం చేయక పోవడంతో చిన్న వెంకటప్ప ఇంటి సమీపంలో డ్రైనేజ్ మురికి నీరు స్తంభించి పోయి రోడ్డుపై పారుతుంది.దీంతో అటు ఇటు వెళ్లే పాదచారులు మురికి నీటిలోనే వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది.డ్రైనేజ్ నుండి వచ్చే మురికి నీరు అంతా రోడ్డు మధ్యలో ఉన్న ఓ కల్వర్టు కింది భాగాన చెత్తాచెదారం పేరుకుపోయి నీరు ముందుకు వెళ్లకుండా స్తంభించడంతో డ్రైనేజ్ మురికి నీరు అంతా రోడ్డుపై వెళు ంది.అంతే కాకుండా డ్రైనేజ్ మురికి నీరు నిల్వగా చేరడంతో అక్కడ ఈగలు,దోమలు,ఇతర క్రిమికీటకాలు వృద్ధి చెంది దుర్వాసన వెదజల్లుతుందని దీంతో రోగాలు సోకే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మలేరియా,డెంగ్యూ,విష జ్వరాలతో పాటు సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదముంది అలాంటి తరుణంలో డ్రైనేజీలో మురికి నీరు నిల్వగా ఉండడంతో పిల్లలకు జబ్బులుసోకే ప్రమాదం ఉందని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.కొన్ని నెలలుగా డ్రైనేజ్ మురికి నీరు స్తంభించి రోడ్డుపై వెళుతున్నప్పటికీ ఒకఅధికారి కూడా పట్టించుకోలేదని గ్రామస్తుల ఆరోపించారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని డ్రైనేజీ నుండి మురికి నీరు సజావుగా వెళ్లేందుకు సహకరించి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.



## దులీప్ ట్రోఫీలో పాల్గొనే

# క్రికెట్ ఆటగాళ్ల భద్రతపై జిల్లా ఎస్పీ సమీక్ష

- బస చేసే ప్రాంతాలు, ఆర్డీటీ మైదానానికి వెళ్లొచ్చే రహదారులు , ఆర్డీటీ మైదానంలో పర్యటించిన ఎస్పీ
- భద్రతాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఈనెల 5 నుండీ 22 వ తేదీ వరకు అనంతపురం ఆర్డీటీ మైదానంలో జరిగే దులీప్ ట్రోఫీలో పాల్గొనేందుకు విచ్చేస్తున్న భారత క్రికెట్ ఆటగాళ్ల భద్రతపై జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదివారం సమీక్షించారు. క్రికెట్ ఆటగాళ్లు అనంతపురంలో బస చేస్తున్న మాసినేని, అలెగ్జాండర్ లాడ్జిల్లో కేటాయించిన గదులను పరిశీలించారు. భద్రతాపరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ... భారత క్రికెట్ ఆటగాళ్లు స్థానిక ఆర్డీటీ మైదానానికి వెళ్లొచ్చే రూట్లలో ఎస్పీ గారు పర్యటించి పలు సూచనలు చేశారు. ఆర్డీటీ మైదానంలో ఎలాంటి చర్యలు చేపట్టాలో పోలీసు అధికారులకు వివరించారు. డ్రెస్సింగ్ రూమ్ లు,



పార్కింగ్ ప్రదేశాలు, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు, గ్యాలరీలు, పార్కింగ్ స్థలాలు, తదితర ప్రదేశాలను నిశితంగా పరిశీలించారు. అదేవిధంగా ...ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనాల రాకపోకలు సాఫీగా జరిగేలా సూచనలు చేశారు. జిల్లా ఎస్పీతో



పాటు అనంతపురం రూరల్ డీఎస్పీ బి.శివారెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, ఒన్ టౌన్ సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్, టూటౌన్ సి.ఐ శ్రీకాంత్, రాప్తాడు సి.ఐ శ్రీహర్ష, ఆర్ఐ కె.రాముడు, ఒన్ టౌన్ ఎస్సై రామకృష్ణ, తదితరులు వెళ్లారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## భారీ వర్షాల నేపథ్యంలో

# అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి..

- సమస్యాత్మక ప్రాంతాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి..
- విద్యుత్ అధికారులు సకాలంలో స్పందించాలి.. ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. వర్షాల వల్ల ఆయా శాఖల పరిధిలో ఎప్పటికప్పుడు జరిగిన నష్టాలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తేవాలని తెలిపారు. మున్సిపాలిటీ, పంచాయతీలలో డ్రైన్లు శుభ్రంగా ఉంచాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా నీరు ముందుకు వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో వర్షాల కారణంగా ప్రజలకు ఏదైనా ఇబ్బంది ఏర్పడినా, విద్యుత్, తాగునీటి, రోడ్డు సౌకర్యం, ఇళ్లు, చెట్లు కూలిపోవడం, ఇతర ఏవైనా అవాంతరాలు మున్సిపాలిటీ అధికారులు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ కు గాని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గాని తెలియజేయాలని కోరారు. ప్రభుత్వ అధికారులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా ప్రజలకు అవసరమైన చోట సాయం అందించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.

## కోచింగ్ క్యాంపు జట్టు విజయం

కదిరిటౌన్, మేజర్ న్యూస్ :పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నందు ఆదివారం నిర్వహించిన 20 20 క్రికెట్ పోటీలలో ఆర్డీటీ కోచింగ్ క్యాంపు జట్టు ఈలైట్ జట్టుపై 6 పరుగుల తేడాతో గెలిచినట్లు కోచ్ నజీర్ తెలిపారు. హెూరా హెూరీగా జరిగిన పోటీలో మొదట బ్యా టింగ్ చేసిన క్యాంపు జట్టు 20 ఓవర్లలో 180 పరుగులు చేశారు. సాయి ప్రణీత్ 60 తాకిబ్ 55 నిశ్చయ్ 26 పరుగులు చేశారు. ఆ తరువాత బ్యాటింగ్ చేసిన ఈ లైట్ జట్టు చివరి వరకు పోరాడి 174 పరుగులు చేశారు. మనోహర్ 60 ఎల్లప్ప 30 గౌస్ 20 పరుగులు చేశారు. క్రీడాకారులు దివంగత రోషన్ ( సీనియర్ క్రీడాకారుడు ) కు శద్ధాంజలి ఘటిం చారు.ఈ కార్యక్రమం లో వెటరన్ క్రీడాకా రులు శామీర్,కరుణ, పాల్గొన్నారు.



## సజావుగా యూపీఎస్సీ పరీక్షలు

- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం మేజర్ న్యూస్ :**యూపీఎస్సీ నిర్వహించే నేషనల్ డిఫెన్స్ అకాడమీ , నావల్ అకాడమీ-2కంబైన్డ్ డిఫెన్స్ అకాడమీ-2024 పరీక్షలు సజావుగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. ఆదివారం నగరంలోని జేఎన్టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రధాన బిల్డింగ్ లో కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ -2 పరీక్షలను, నగరంలోని కె.ఎస్.ఎన్ గవర్నమెంట్ యూజీ , పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్ కళాశాలలో నేషనల్ డిఫెన్స్ అకాడమీ , నావల్ అకాడమీ ఎగ్జామినేషన్ -2, 2024 పరీక్షలను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలకృష్ణ సినీ ఇండ్రస్టీలో అడుగుపెట్టి

# 50 వసంతాలు పూర్తి..

- కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి టౌన్, మేజర్‌న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే, సినీ హీరో నందమూరి బాలక్రిష్ణ సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టి 50 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంలో ఎన్‌బీకే ఫ్యాన్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. మొదటగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సినీ హీరోగానే కాకుండా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ ప్రజలకు సేవ చేయడం అభినందనీయమని తెలిపారు. నందమూరి వంశం ప్రజా సేవకే అంకితమని తెలిపారు. ఆయన మరిన్ని పదవులు



చేపట్టాలని ఎమ్మెల్యే కందికుంట ఆకాంక్షించారు. కార్యక్ర మంలో కాంట్రాక్టర్ క్రిష్ణమోహన్ నాయుడు, నాయకులు మధు, కటిక ఖాదర్ బాషా, నాయకులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం, శెట్టూరు,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గాండ్లపెంట,
రొళ్ల, గుంతకల్లు రూరల్

## చేనేత హస్తకళ ప్రదర్శన, అమ్మకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని గీతామందిరంలోశ్రీ కళాజ్యోతి హ్యాండ్ క్రాఫ్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం చేనేత హస్తకళ ప్రదర్శన, అమ్మకాలను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రారంభించారు. మొదటగా నిర్వాహకులు ఎమ్మెల్యే కంది కుంట ఘన స్వాగతం పలికారు. అనంతరం చేనేతకు సంబంధించి హైదరాబాద్ బ్లాక్ పెయింట్ శారీస్, బెంగాలీ కాటన్, మంగళగిరి, నారాయణపేట, ధర్మవరం, పోచంపల్లి, టస్కర్, బాగలపుడి సిల్క్, చీరలు ఈ ప్రదర్శనలో ఉంచడం జరిగిందన్నారు. హస్త కళలకు సంబందించి హైదరాబాద్ ముత్యాలు, అభరణాలు, గోల్డ్ కలరింగ్, కొండపల్లి, ఏటికొప్పాక చెక్క బొమ్మలు, ఫుడ్ క్వారింగ్, సారంగ పూర్ ఉడ్ ఐటమ్స్, జైపూర్ పెయింటింగ్స్, బ్లాక్ అండ్ వైట్ బొమ్మ లు ప్రదర్శించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ కళాజ్యోతి హ్యాండ్ క్రాఫ్ట్ వెల్ఫేర్ సొసైటీ వారు కదిరిలో చేనేత, హస్తకళ ప్రదర్శన, అమ్మకాల కార్యక్రమం చేపట్ట డం అభినందనీయమని తెలిపారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 15 వరకు పట్టణ ప్రజలకు అందుబాటులో ఉం టాయని, కొనుగోలు చేయవచ్చని సూచించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, నిర్వాహకులు పాల్గొన్నారు.



# రేపు కామ్రేడ్ పోలా రామాంజనేయులు వర్ధంతి

- సేవ కార్యక్రమాల్లో చేనేత సంఘం, సిఐటియు
-హాజరవుతున్న చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు




**ధర్మవరం మేజర్ న్యూస్:** చేనేత కార్మిక సంఘం నాయకులు కామ్రేడ్ పూల రామాంజనేయులు మొదటి వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లుసిపిఎం వాటి అనుబంధ శాఖలు పేర్కొన్నాయి. సిపిఎం వాటి అనుబంధ శాఖల ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, సిపిఎం నాయకులు ఎస్హెచ్ భాష ,సి ఐ టి యు మండల కన్వీనర్ జె.వి. రమణ , కో కన్వీనర్ ఎల్ ఆదినారాయణ మాట్లాడుతూధర్మవరం ఎన్జీవో హెూంనందు మంగళవారం ఉదయం 10 గంటలకు వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పిల్లల మరి బాలకృష్ణ హాజరవుతున్నారు. కామ్రేడ్ పోల రామాంజనేయులు గారు తన జీవితకాలం చివరిదాకా చేనేత పరిశ్రమ కాపాడడం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించారన్నారు. కార్మికులకు అవసరమైన గిట్టుబాటు ధరలను కల్పించడం కోసం ,మార్పు, రేషములను ప్రభుత్వం సబ్సిడీతో అందించాలని, ముఖ్యంగా ఈరోజు చేనేత కార్మికులకు ప్రతినెల 2000 రూపాయలు అందు కోవడానికి అప్పటి మాజీ ముఖ్యమంత్రి క్రీస్తు శేషులు వైయస్ రాజశేఖరరెడ్డి గారిని ప్రత్యక్షంగా కలిసి కార్మికుల కోసం ఆరాటపడిన వ్యక్తి, పోలా రామాంజనేయులు అన్నారు. చేనేత పరిశ్రమకు నష్టం కలిగించే పవర్ లూమ్స్ లో చేనేతకు కేటాయించిన 11 రకాలను వేయకుండా తన జీవితాంతం పోరాటాలు నిర్వహించిన ఘనత పోలా రామాంజనేయులుకే దక్కుతుందని వారు పేర్కొన్నారు. ప్రజా సంఘాలు ,ప్రజలు, మేధావులు ,సానుభూతిపరులు, చేనేత పరిశ్రమను కాపాడాలనే ప్రతి వ్యక్తి , వచ్చి ఆయన మొదటి వర్ధంతిని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మికుల నాయకులు వెంకటస్వామి ,హరి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు

-ఘనంగా పచ్చ అశోక్ జన్మదిన వేడుకలు
-కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బస్టాండ్ సర్కిల్లో గల ఎన్టీఆర్ విగ్రహనికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలుఘన నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలిసారి సీఎంగా ప్రమాణం చేసి నేటికి 29 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారని, 30సంవత్సరాలలోనికి అడుగుడుతున్న సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1995, సెప్టెంబర్ 1న తొలిసారి ఏపి సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడంతో పాటు నాలుగున్నర దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో మైలు రాళ్లను అయన అధిగమించారన్నారు. 28 ఏళ్లకు ఎమ్మెల్యే, 30ఏళ్లకు మంత్రి, 45 ఏళ్లకు సీఎంఅయ్యారనీ.ప్రస్తుతం 74 ఏళ్ళ వయసులో నాలుగోసారి సీఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. అలాగే తన సినీ ప్రస్తావనంలో నందమూరి బాలకృష్ణ నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్నారని ఇవేడుకలో ప్రస్థావించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పచ్చ అశోక్ జన్మదిన వేడుక కార్యకర్తలు నాయకులు అభిమానులు ప్రత్యేక నిర్వహించారు. కేక్ కట్ చేసి అలాగే అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి రామలక్ష్మణులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పచ్చ అశోక్ కు నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలు దేవుడు అందించాలని భవిష్యత్ లో ఉన్నత పదవులు అధిరోహించాలని శుభాకాంక్షలు తెలుపుతూ తనకు ఉన్న ఉన్నత స్థాయి పరిచయలతో మండలం లోఉన్న యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలని పలువురు కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో కసిరెడ్డి పల్లి రాజారెడ్డి హరి ప్రకాష్ రూషవదేవుడు అజతుల్లా, గిరిధర్ గౌడ్ మాజీ సర్పంచ్ రవి నాయక్, పచ్చా సోమశేఖర్, మహిళా న్యాయవాది రమాపావని రాయల్,వీర మహిళ కావేరి హరి, ప్రకాష్, హరి, లక్ష్మీ నరసు, గంగా ప్రసాద్, కృష్ణ, శ్రీనివాసులు, నాగేంద్రతో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన అంధ ఉద్యోగికి సన్మానం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని దివ్యాంగ సంక్షేమ శాఖ కార్యాలయంలో 42 సంవత్సరాలుగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన అంధ ఉద్యోగి ఆనందయ్య సన్మాన సభ ఆదివారం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న హాజరై దివ్యాంగ ఉద్యోగి ఆనందయ్య దంపతులను పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనందయ్య చూపు లేకపోయినా ఎంతో ఓర్పు నేర్పులతో 42 సంవత్సరాలు ఉద్యోగం బాధ్యతయుతంగా పనిచేయడం అభినందనీయమన్నారు. ఆనందయ్య అంధవికలాంగుడైన తన వృత్తిలో న్యాయం చేసే వాడని, ఆయనును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు రమణ ,సర్దానప్ప, ఏరిస్వామి ,ఆఫీస్ సిబ్బంది సూపర్డెంట్ రమణ ,సిరాజ్ ,తదితర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైద్ధాంతిక ఆలోచనలతోనే జనవిజ్ఞాన వేదిక అభివృద్ధి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సైదాంతిక పరమైన ఆలోచన,శాస్త్రీయ విజ్ఞానంతోనే జనవిజ్ఞాన వేదిక అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్సీ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా.ఎం.గేయానంద్ తెలియజేశారు.జన విజ్ఞాన వేదిక జిల్లా వార్షిక మహాసభ ఆదివారం నగరంలోని ఒకేషనల్ జూనియర్ కాలేజ్‌లోజరిగింది.ఈ ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రచార సంబంధమైన కార్యక్రమాలు చేయడం ద్వారా జన విజ్ఞాన వేదిక అభివృద్ధి చెందినట్లు కాదని,ప్రజలను శాస్త్రీయ విజ్ఞానం వైపు మరల్చినప్పుడే నిజమైన అభివృద్ధి అని ఆయన అన్నారు. దేశంలో జరుగుతున్న అభివృద్ధి వెనక శాస్త్రీయ విజ్ఞానము శాస్త్రీయ ఆలోచన దాగి ఉందని దీన్ని ప్రజల్లోకి తీసుకుపోయే విషయంలో మాత్రం ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని, దీనివల్ల ప్రజల్లో అశాస్త్రీయ భావాలు ఇంకా నెలకొని ఉన్నాయని అన్నారు. జిల్లా ప్లీనం సందర్భంగా గతంలో చేసిన కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను నిర్ణయించుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రామిరెడ్డి,లక్ష్మీనారాయణ,తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర నాయకులు రంగన్న,సాకె భాస్కర్ ,జిల్లా నాయకులు డా..పి. ప్రసూన,గాంగేనాయక్, వీరరాజు,రామిరెడ్డి,చిత్తప్ప, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు కలుషితం

- తాగునీటి బోరు వద్ద మురుగునీరు
- గ్రామంలో ప్రబలుతున్న జ్వరాలు
- పాలకులు స్పందించాలని కోరుతున్న ప్రజలు



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలానికి కూత వేటు దూరంలో ఉన్న మామిళ్ళకుంట్లపల్లి గ్రామంలో తా బోరు వద్ద మురుగునీరు చేరడంతో, తాగునీరు కలుషితమై సీజనల్ వ్యాధులు వస్తే ఎలా అని ఆ గ్రామస్తులు వాపోతున్నారు. అసలే సీజనల్ వ్యాధులు సోకే కాలం అందులో తాగునీటి ట్యాంకు వద్ద మంచినీటి బావి బోరు చుట్టూ మురుగునీరు చేరడంతో కలిసితమై, అతిసార, జ్వరాలు వస్తే ఏంటని గ్రామానికి చెందిన ప్రజలు ఆవేద న వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గ్రామంలో ఆరేడు మంది దాకా జ్వరాల బారిన పడినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఒకే చోట తాగునీటి బోరు, సత్యసాయి ట్యాంకు ఉండడం చేత మురికి నీరు ఎక్కువై వ్యాధు లు సోకే ప్రమాదం ఉందని అధికారులు, ప్రజా ప్రతినిధులు చూస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అధికా రులు, ప్రజా ప్రతిని ధులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులు చెబుతు న్న ఏం ప్రయోజనం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మురుగునీరు ఏరులై పాడుతుంటే, దోమలు వృద్ధి చెంది జ్వరాలు వస్తాయని ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతు న్నారు.

# 6న సీపీఐ దేశ వ్యాప్త ఆందోళనను జయప్రదం చేయండి

-పోస్టర్ల ఆవిష్కరణలో సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ పిలుపు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలు పరిష్కరించాలని, నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని ఈనెల 6న సీపీఐ దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న ఆందోళనలకు ప్రజలు మద్దతు ఇచ్చి జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆయన జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణస్వామితో కలసి దేశ వ్యాప్త ఆందోళన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పేదలపై భారాలు మోపుతూ కార్పొరేట్లకు రాయితీలు ఇచ్చి కొమ్ము కాస్తోందని ధ్వజమెత్తారు. నిత్యవసర సరుకులు, పెట్రోల్, డీజల్ ధరలు అమాంతం పెంచడంతో పేద, మధ్య తరగతి ప్రజలు అమాంతంగా పెరగడంతో కుటుంబాల పోషించుకోవడం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు భారాలు మోపుతున్న కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా సీపీఐ దేశ వ్యాప్త ఆందోళనలకు పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని తహశీల్దారు, ఆర్.డి.ఓ, ,మున్సిపల్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేదుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి. లింగమయ్య, టి. నారాయణస్వామి, వ్యవసాయం కార్మిక సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి, సిపిఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు, ఏఐవైఎఫ్ కార్యదర్శి సంతోష్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కుల్లాయిస్వామి పాల్గొన్నారు.



# జీవకోటికి ఆయువు పోసే చెట్లను సంరక్షిద్దాం

## – రూరల్ సిఐ శ్యామ్ రావు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** సకల జీవకోటికి ప్రాణ వాయువులు అందించే మొక్కలను, చెట్లను సంరక్షించి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు పెంచాలని ముదిగుబ్బ రూరల్ సీఐ శ్యామ్ రావు తెలిపారు. ఆదివారం స్థానిక రూరల్ సీఐ కార్యాలయ ఆవర ణలో ప్రముఖ పర్యావరణవేత్తలు భాస్కర్ నాయుడు, రఘునాథ్ శర్మ సహకారంతో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీఐ శ్యామ్ రావు మాట్లాడుతూ రాష్ట్ర అటవీ శాఖ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధి లోను అవకాశం ఉన్న ప్రాంతాలలోనూ మొక్కలు నాటి సంరక్షించడానికి నిబద్ధతతో చర్యలు చేపట్టామన్నారు. ప్రపంచంలోనే చెట్ల యొక్క అవశ్యకతను, ప్రాధాన్యతను గుర్తించి భారతదేశంలో చెట్లను పూజించే సంస్కృతి అనాదిగా కొనసాగు తోందన్నారు. దైవంగా భావించే చెట్లను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా అడవుల క్షీణత, అక్రమంగా నరికి వేయడం వలన వాతావరణంలో ఏర్పడుతున్న అస మానతల కారణంగా మానవాళి పలు దుష్పరి ణామాలను ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. భవిష్యత్ తరాల వారు ఎదుర్కోవాల్సిన దుష్పరిణామాలను గుర్తించి విరివిగా మొక్కలు నాటి సంరక్షించి భావితరా లకు పచ్చదనాన్ని అందిద్దామని పేర్కొ న్నారు. సకాలంలో వర్షాలు కురవాలన్నా పర్యావర ణం సమతు ల్యంగా ఉండాలన్న మొక్కల ప్రాధాన్యతను అందరూ గుర్తించాల న్నారు. జీవకోటికి ఊపిరి పోసే చెట్లను తమ అక్రమ సంపాదన కోసం, స్వల్పకాలిక ప్రయోజనాల కోసం ఎటువంటి అనుమ తులు లేకుండా నరికి వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రవర్తించాలని, అక్రమంగా చెట్లను నరికివేసిన కఠిన చర్యలు చేపడతామ న్నారు. అనంతరం రూరల్ సర్కిల్ కార్యా లయం ఆవరణలో సీఐ శ్యామ్ రావు, పట్నం ఎస్ ఐ నరసింహుడు, తాడిమ ర్రి ఎస్సై నాగ స్వామి, పోలీసు సిబ్బంది, స్థానిక పాత్రికేయులు మొక్కలు నాటి వాటిని పరిరక్షిస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు.

# అనంతపురం అభివృద్ధికి పాలకవర్గం ఐక్యంగా ముందుకు నడుస్తుంది

## – అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం అభివృద్ధిలో పాలకవర్గం అంతా ఐక్యంగా నడుస్తుంది అనడానికి ప్రస్తుతం జరిగిన స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికలే నిదర్శనమని అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం తెలియజేశారు. అనంతపురం నగరపాలకలో వైయస్సార్ పార్టీకి చెందిన కార్పొరేటర్లకు సంబంధించి ఐదు మంది స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్లుగా ఎంపిక కావడంతో ఆదివారం ఎన్నికల అధికారి, ఇన్చార్జి కమిషనర్ శ్రీహరి బాబు చేతుల మీదుగా ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి డిక్లరేషన్ ఫారాలను మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డి లతో కలిసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్లుగా ఎంపికైన వారు అందుకున్నారు. అనంతరం మేయర్ వసీం మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ నుంచి 48 మంది కార్పొరేటర్లు ఎంపిక కాగా ఎన్నికల సమయంలో ఇద్దరు మాత్రమే తెలుగుదేశం పార్టీలోకి చేరారు అన్నారు. స్టాండింగ్ కమిటీ ఎన్నికల సందర్భంగా వైఎస్ఆర్ పార్టీకి చెందిన వారు తెలుగుదేశం పార్టీలోకి చేరతారని ప్రచారం చేశారని ఎన్నికల అనంతరం ఐదు స్థానాలకు ఐదు స్థానాల్లో వైఎస్ఆర్ పార్టీకి చెందిన వారే ఏకగ్రీవంగా ఎంపిక కావడంతో అవన్నీ ఊహాగానాలని తెలిసిపోయిందన్నారు. మా పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు, అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి సూచనలు, సలహాలతో మేమంతా కలిసికట్టుగా నడుస్తున్నామన్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్లు మేయర్లు తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారని అనంతపురంలో అలాంటి పరిస్థితి లేదని వైయస్సార్ పార్టీ అధిష్టానం మేరకే నడుచుకుంటామన్నారు. కొందరు రాజ్యసభ సభ్యులు మంత్రులుగా పనిచేసిన వారు కూడా పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం చాలా బాధాకరమని ఇది మంచిది కాదన్నారు. ఒడిదుడుకులు సహజమేనని కష్టకాలంలో మనమంతా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి వెంట నడిస్తే కచ్చితంగా రాబోవు రోజుల్లో మంచి రోజులు వస్తాయని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి గారు చేసినటువంటి సంక్షేమం ప్రజలు ఎప్పటికీ మరిచిపోరన్నారు. స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్లుగా ఎంపికైన వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఏకగ్రీవంగా ఎంపిక కావడానికి అన్ని విధాల సహకరించినటువంటి కార్పొరేటర్లు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందరం కలిసి రాబోవు రోజుల్లో అనంతపురం అభివృద్ధికి తమ వంతు సహకారం అందించి అనంతపురం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్లు నాగ వినీత, అనిల్ కుమార్ రెడ్డి, నరసింహులు, రహంతుల్లా, సుజాత, కార్పొరేటర్లు బాలాంజనేయులు, సైపుల్ల బేగ్, కమల్ భూషణ్ పాల్గొన్నారు

# పీడీఎస్‌యూ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము నగరంలోని యాదవ్ భవనంలో ఈనెల 2,3,4,5 తేదీలల్లో నిర్వహించనున్న పీడీఎస్‌యూ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను, జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఆర్అండ్బి గెస్ట్‌హౌస్‌లో ఆయన జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్రప్రసాద్‌తో కలసి రాష్ట్రస్థాయి వైజ్ఞానిక శిక్షణ తరగతుల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2న నగరంలోని ఆర్ట్స్ కాలేజ్ నుండి విద్యార్థి ప్రదర్శన ఉంటుందని, 3,4,5 తేదీలలో యాదవ ఫంక్షన్ హాల్ సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తరగతుల ప్రారంభ ఉపన్యాసం రాయలసీమ ఉద్యమ నేత భూమన్ చేస్తారని తెలిపారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు హృదయ రాజు, ఇప్టు రాష్ట్ర అధ్యక్షులు పి.ప్రసాద్, రాయలసీమ సమస్యలపై, ఓపీడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు బోధకులుగా విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ తరగతల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేకంగా విధానాలపై చర్చించి భవిష్యత్ పోరాటాలకు కార్యచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూజిల్లా కోశాధికారి బండారు శంకర్, డివిజన్ కార్యదర్శి తేజ, అధ్యక్షుడు నరేష్, రాఘువేంద్ర, అభి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ ఉద్యోగులకు బిక్ష కాదు..ఉద్యోగుల హక్కు

## – ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం




కదిరి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఏపీటీఎఫ్ 1938 సత్యసాయి జిల్లా శాఖ ఆధ్వ ర్యంలో ఆదివారం ఉద్యోగుల పెన్షన్ సెప్టెంబర్ 1 విద్రోది నంగా పాటిస్తూ కదిరిలో నిరసన ర్యాలీ నిర్వ లు. ఈ సందర్భంగానే అధ్యక్ష , ప్రధాన కార్య దర్శులు బడా హరిప్రసాద్ రెడ్డి, కాలువ సురేంద్ర మాట్లాడు తూ సిపిఎస్ అమలు విద్రోహ దినంగాపాటిం చడం జరిగిందన్నారు. స్థానిక కదిరి ఆర్ అండ్ బి అతిథి గృహం నుంచి నిరసన ర్యాలీ చేపట్టి బస్టాండ్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ప్పుడల్లా మారడానికి పెన్షన్ బిక్షము కాదని, ఉద్యోగుల హక్కు అని నినదించారు. ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానకర్తగా జీవిత కాలాన్ని ధారపోసి పదవి విర మణ అనంతరం సామాజిక భద్రత కొరవడిన సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ లాంటి స్కీములను అంగీకరించబోమని, ఇవేవీ ఓపిఎస్ కు ప్రత్యామ్నాయం కాబో వని బలవంతంగా యుపిఎస్ లాంటి స్కీములను ఉద్యోగులపై రుద్దితే భవిష్య త్తులో పోరాటాలకు వెనుకాడబోమని తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం సత్యసాయి జిల్లా అసోసియేట్ అధ్య క్షులు నర్సిరెడ్డి, అద నపు ప్రధాన కార్యదర్శి వెంకటేష్ బాబు, స్టేట్ కౌన్సిలర్ విజయ శేఖర్ రెడ్డి, నాయకులు సహదేవరెడ్డి, వరదా రెడ్డి,అమరేంద్ర ,కిరణ్, ఆంజనేయులు, నాగరాజు, సహదేవ రెడ్డి, సుభహన్, చంద్ర, లక్ష్మీపతి రెడ్డి, శ్రీని వాసులు తదితరు ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం

## – నిందితులను శిక్షించే వరకు పోరాటం ఆగదు :సాకే హరి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : గుడ్ల వల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో బాలికల వాష్ రూమ్‌ల్లో రహస్య కెమెరాలు ఏర్పర్చిన నిందితులను శిక్షించే వరకు పోరాటం ఆపేదే లేదని బీసీ,ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు గుడ్ల వల్లేరు ఇంజనీరింగ్ కళాశాల్లో జరిగిన దారుణ ఘటనలను ఖం డిస్తూ నిరసన తెలుపుతూ సమీపంలోని తెలుగు తల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. విద్యార్థినుల వాష్ రూమ్ ల్లో రహస్య కెమెరాలు ఏర్పాటు చేశారని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని పూర్తిగా తప్పుపట్టారు. జిల్లా ఎస్పీ సైతం ఇంత దారుణం జరుగుతుంటే ఇది పెద్ద కేసు కాదని హేళనగా మాట్లాడడం సమంజసం కాదన్నారు.విద్యార్థినిలు ఇల్లుకు పోవాలని కాలేజీ సిబ్బంది హెచ్చరికలు జారీ చేయడంపై మండిపడ్డారు. కార్యక్రమంలో మానవ కుల సంఘం నారాయణస్వామి.బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులుచంద్ర చర్లహరి.బేడ బుడగ జంగం శిరీశాల అంజి.ఫైట్ పర్ రైట్స్ కేపి రాజు.మల్లికార్జున.పూసల సంఘం హనుమంతు, శేషు,శాంతమ్మ.రేణుక. లక్ష్మీనారాయణ.ఈశ్వరయ్య. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1 తేది ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవితాల్లో చీకటి రోజు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : సెప్టెంబర్ 1 ఉద్యో గులు, ఉపాధ్యాయుల జీవితాలలో చీకటి రోజని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్)నే అమలు చేయాలని, ఇతర ఏ స్కీములూ వద్దని డిటీఎఫ్ జిల్లా అధ్య క్షుడు గౌస్ లాజమ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యూని ఫైడ్ పెన్షన్ స్కీం (యు పీఎస్)ను దేశవ్యాప్తం గా అమలు చేయ డాన్ని వ్యతిరేకిస్తున్నా మని తెలిపారు. యూపీఎస్ అమలు వల్ల ప్రభుత్వ ఉద్యోగ, ఉపా ధ్యాయులకు అదనంగా ఎలాంటి ప్రయోజనమూ లేదని విమర్శించారు. సీపీఎస్, జీపీఎస్ లను ప్రభుత్వం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నర్సిం హులు, యన్.సి, సోమశేఖర్ నాయక్, వెంకటచలమయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

## – ఏపీటీఎఫ్ నాయకుల డిమాండ్

**హిందూపురం మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం నాయకుల పిలుపుమేరకు సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు దినమును పెన్షన్ విద్రోహ చీకటి దినంగా అభివర్ణిస్తూ హిందూపురం తహసిల్దార్ కార్యాలయం ముందు ఏపీటిఎఫ్ జిల్లా కార్యదర్శి అంజన మూర్తి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంజన మూర్తి మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం (ఓపియస్) తప్ప ఏ ఇతర ప్రత్యామ్నాయ విధానాలు మాకు ఆమోదయోగ్యం కాదని ఉద్యోగ ఉపాధ్యాయుల 20 సం.రాల కోరికను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సీనియర్ నాయకులు గురు రాజారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు పెత్తందారులకు తలవొగ్గి ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మికుల పట్ల సిపియస్, జిపియస్, యుపియస్ లంటూ కాలయాపన చేయడం తగదన్నారు. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ గతంలో పిఎఫ్ సౌకర్యం ఉన్న ఉద్యోగ ,ఉపాధ్యాయులకు వీలుగా వారి ఖాతా నందు ఎంత జమ ఉన్నదో చూసుకోవడానికి వీలుగా ఉండేదని,గత ఐదు సం.రాలుగా వారి సొమ్ము చూసుకోవడానికి వీలు లేకుండా చేసారని మండిపడ్డారు.లేపాక్షి ,హిందూపురం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూషణ్, నాగరాజు మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానంలో ఉద్యోగి పదవి విరమణ అనంతరం నరకయాతన




అనుభవించే పరిస్థితిలో ఉన్నాయి. ఉద్యోగుల జీతాల నుండి 10 శాతం కట్ చేస్తూ షేర్ మార్కెట్లో పెట్టి దాన్ని పదవీ విరమణ అనంతరం ఉద్యోగులు పెన్షన్ గా ఇవ్వడం సమంజసం కాదన్నారు. పాత పెన్షన్ విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం రాజేశ్వరి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉద్యమాలకు నాంది ఉద్యమాల ద్వారానే పోరాడి పాత పెన్షన్ విధానాన్ని సాధించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కో కన్వీనర్ నారాయణస్వామి, మండల కార్యదర్శి నారాయణస్వామి, ఆదినారాయణ, రవికుమార్, రవీంద్ర ఆంజనేయులు, ఉమా మహేష్ , షఫీ ఉల్లా, శంకర్ నాయక్ నరసింహమూర్తి,ప్రేమ్ కుమార్,నూర్ భాషా లేపాక్షి, హిందూపురం పరిగి ఏపీటీఎఫ్ నాయకులు హాజరై నిరసన వ్యక్తం చేశారు.

## ఒపిఎస్‌కు మరో ప్రత్యామ్నాయం లేదు..

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి : ఎస్‌టియు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని, వెంటనే ఒ పి ఎస్ అమలు చేయాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు నీలూరు రమణా రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన యు పి ఎస్ (యూనిఫైడ్ పెన్షన్ స్కీం) పథకం వలన ఉపాధ్యాయులకు కొత్తగా వచ్చే ప్రయోజనం ఏమీలేదని, దీనిని రాష్ట్రాలు కూడా అమలు చేసుకోవచ్చని తెలపడం సమంజసంగా లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సి పి ఎస్ స్థానంలో జి పి ఎస్ అమలుకు గెజిట్ విడుదల చేసిన నేపథ్యంలో ఉపాధ్యాయుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో జి పి ఎస్ గెజిట్ నిలుపుదల చేసిందని తెలిపారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపడుతున్న యుపిఎస్‌కి జి పి ఎస్ కి పెద్ద తేడా ఏమీ లేదని, దీనిని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలలో అమలు చేయాలని చూడడాన్ని రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్‌టియు అనంతపురము జిల్లా పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలను అయోమయానికి గురి చేయకుండా పై పథకాలన్నిటినీ రద్దుచేసి ఒ పి ఎస్ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు మాట్లాడుతూ.. ప్రహసనం లా సాగుతున్న పని సర్దుబాటు ప్రక్రియను మండల పరిధికే పరిమితం చేయాలని, కొన్ని నెలలుగా ఆగిన పదోన్నతులు, బదిలీలను చేపట్టాలని, సరెండర్ లీవ్, పిఎఫ్, ఎ పి జి ఎల్ ఐ బకాయిలను




విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు ఎన్ రమణా రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి సూర్యుడు,రాష్ట్ర కౌన్సిలర్స్ కృష్ణమోహన్ ,, మున్సిపల్ ఉపాధ్యాయుల రాష్ట్ర కన్వీనర్ బి.ఫణి భూషణ్ జిల్లా నాయకులు మాజీ జిల్లా అధ్యక్షులు గోవిందు, మోడల్ స్కూల్ ఎస్ టి యు రాష్ట్రకౌన్సిలర్యాదవ మూర్తి, జిల్లా అద్యక్షుడు శ్రీరాములు, ఎస్ టి యు జిల్లా నాయకులు వి.రాజ శేఖర్,, బాబ్జీ నాయక్, డేనియలు, రామకృష్ణ, మల్లికార్జున, మురళీకృష్ణ, సురేష్ కుమార్, నరసింహులు, నారాయణస్వామి, సంజప, వేణుగోపాల్, రాజన్న జయరాజ్, కిరణ్ కిషోర్, శ్రీనివాసులు గంగాధర్ నాగేంద్ర, చంద్రశేఖర్, రామాంజనేయులు, ప్రసాద్, శ్రీనివాసులు, నరసింహారెడ్డి, పరమేష్ రెడ్డి, కుల్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**– కురుగుంట అందుల అనాధాశ్రమానికి వాషింగ్ మిషన్ వితరణ...**

**– నేడు పండుగ వాతావరణం లో జన్మదిన వేడుకలు.. పలు సేవా సామాజిక కార్యక్రమాలు...**

**– జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జ్ టి సి వరుణ్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టిసి వరుణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం కురుగుంట అంద మహిళల, అనాధ పిల్లల ఆశ్రమానికి ఐటిఐ ఉద్యోగి, తమ్ముడు మండల జనసేన నాయకులు



శ్రీనివాసులు రూ 30 వేలు విలువచేసే వాషింగ్ మిషన్ ను జనసేన అధ్యక్షులు టిసి వరుణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భం గా వరుణ్ మాట్లాడుతూ... జనసేన అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో నేడు పలు సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించ తలపెట్టామన్నారు. అనంతపురం జూనియర్ కళాశాలలో మొక్కలు నాటడం, పాతూరు శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద డొక్కా సీతమ్మ పేరిట అన్నదాన కార్యక్రమం, తపోవనం నారాయణపురం లో పలు కార్యక్రమాలతో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పలు సేవా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వరుణ్ తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలో డాక్టర్ మానస రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. అనంతపురం సాయి నగర్ 3వ క్రాసులోని మానస హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఉచిత



వైద్య శిబిరంలో డాక్టర్ కొప్పెర్ల మానస రెడ్డి మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మానస రెడ్డి మాట్లాడుతూ శింగనమలలో తాను పుట్టి పెరగడంతో పాటు ఇక్కడ చదువుకొని తాను డాక్టర్ కావడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. అదే విధంగా తాను పుట్టి పెరిగిన సొంత గ్రామంలో మహిళల కోసం ప్రత్యేకంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలియజేశారు. పేద మహిళల కోసం తాను ఉచిత వైద్య శిబిరం మొట్టమొదటిసారిగా శింగనమలలో ఎర్పాటు చేయడం తాను నిజజీవితంలో ఎప్పటికి మరచిపోలేనని తెలియజేశారు. ఉచిత వైద్యశిబిరానికి సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తన సొంత క్లినిక్ లో కూడా పేద మహిళల కోసం తనచేతనైనంత ఉచిత వైద్య సేవలు అందిస్తానని ఆమె తెలియజేశారు.

# ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవ సంస్థ ఆధ్వర్యంలో దోమతెరలు వితరణ



తాడిపత్రి మేజర్ న్యూస్ : ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలోని భగత్ సింగ్ నగర్ కాలనీలో ఉన్న కాలేజీ గర్ల్స్ హాస్టల్ (సోషల్ వెల్ఫేర్) విద్యార్థినులకు 6వేల రూపాయలు విలువచేసే 20 దోమతెరలు 80 మంది విద్యార్థినుల కు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు గురప్ప మాట్లాడుతూ హాస్టల్ వార్డెన్ సువర్ణ అభ్యర్ధన మేరకు విద్యార్థినిలు సీజనల్ వ్యాధులకు గురికాకుండా ఉండేందుకు దోమల బారి నుండి రక్షణ పొందేందుకు ఈ దోమతెరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ నడవడిక ఆదర్శప్రాయంగా ఉండాలని ఆకర్షణలకు లోను కావద్దని ఉపాధ్యాయుల ద్వారా మంచి విద్యాబుద్ధులు పొందాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమా%శీ% లో హాస్టల్ వార్డెన్ సువర్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు గురప్ప,గౌరవాధ్యక్షులు శ్రీహరి సంస్థ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు,మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి,కన్వీనర్ నారబోయిన శంకర్, ఉపాధ్యక్షులు కుమారస్వామి, సభ్యులు రామేశ్వర్ రెడ్డి, వీర భాస్కర్, జాఫర్ మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# డీఎస్సీ కోచింగ్ సెంటర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే రాజు

మడకశిర, మేజర్ న్యూస్:స్థానిక పట్టణం లో ఉన్న ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ ను ఆదివారం ఎమ్మెల్యేరాజు సందర్శించారు. కోచింగ్ తీసుకుంటున్న అభ్యర్థుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.అనంతరం సమస్యలు విన్న ఆయన స్పందించి,వెంటనే పరిష్కరిస్తానని ఆయన అభ్యర్థులకు హామి ఇచ్చారు..తన సొంత ఖర్చుతో నియోజక వర్గం లో నిరుద్యోగ యువతకు ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ ను ఆయన ప్రారంభించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో బీఈడీ, టీటి సీ వంటి చదువులు చదివి,ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల కు ఇది మంచి అవకాశం అని ,ఇటువంటి అవకాశం పేద అభ్యర్థులకు కల్పించడం ఒక మంచి కార్యక్రమం అని అభ్యర్థులు తెలిపారు.,ఇటువంటి మంచి పని చేస్తున్న ఎమ్మెల్యే రాజు నియోజక వర్గానికి రావడం నియోజక వర్గ ప్రజలు చేసుకున్న అదృష్టం అని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో కోచింగ్ ఫ్యాకల్టీ,అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

